## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం


# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 86 | మంగళవారం, జూన్ 25, 2024 | RNI NO: APTEL16151 | పేజీలు : 8 | వెల: రూ.2

## నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

### ::: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

ఢిల్లీ: నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం అయిందని మండిపడ్డారు. సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాదిమంది విద్యార్థుల భవితవ్యానికి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. కాగా.. నేడు ఢిల్లీకి వచ్చిన సీఎం రేవంత్ బిజీ బిజీగా గడిపారు. పలువురు కేంద్రమంత్రులను కలిసి తెలంగాణ సమస్యలను పరిష్కరించాలని కోరారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. రేపు సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం.

## శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తులు మనసు గెలుచుకునే విధంగా ఇంజనీర్ విభాగం వారి పనితీరు!!





2లో



## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన హోంమంత్రి అనిత, పోలీసు ఉన్నతాధికారులు

**నేడు వరుస సమావేశాలతో పవన్ బిజీ**

**విజయవాడలో పవన్ క్యాంపు కార్యాలయానికి వచ్చిన హోంమంత్రి అనిత**

**డిప్యూటీ సీఎంకు శుభాకాంక్షలు తెలిపిన వైనం**

**పవన్‌ను కలిసిన విజయవాడ సీపీ, డీసీపీ**

ఏపీ హోంమంత్రి వంగలపూడి అనిత, పలువురు పోలీసు ఉన్నతాధికారులు ఈ సాయంత్రం విజయవాడలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. విజయవాడలోని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయానికి విచ్చేసిన అనిత... పవన్ కల్యాణ్ కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇరువురు పలు అంశాలపై చర్చించుకున్నారు. ఇక, విజయవాడ నగర పోలీస్ కమిషనర్ పీహెచ్ డీ రామకృష్ణ, డీసీపీ ఆదిరాజ్ రాణా కూడా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను కలిశారు. వారు పవన్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. పవన్ కల్యాణ్ ఈ ఉదయం నుంచి వరుస సమావేశాలతో బిజీగా

(మిగతా 2వ పేజీలో)

# హామీల అమలుకు శ్రీకారం

### తొలి కేబినెట్‌లోనే కీలక నిర్ణయాలు.. ఆ 5 సంతకాలకు ఆమోదం

- గంజాయి నియంత్రణకు ఐదుగురు మంత్రులతో కమిటీ
- జూలై నుంచి పెంచిన పింఛన్
- 1న బకాయితో కలిపి చేతికి రూ.7 వేలు
- సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటికే పంపిణీ
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దుకు ఆమోదం
- తొలి దశలో 183 అన్న క్యాంటీన్లు
- రాష్ట్రవ్యాప్తంగా నైపుణ్య గణనకు నిర్ణయం
- ఇక ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీనే
- 7 అంశాలపై శ్వేత పత్రాల విడుదలకు ఓకే



అమరావతి, జూన్ 24 : మెగా డీఎస్సీ, సామాజిక పింఛను రూ.4వేలకు పెంపు, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, నైపుణ్య గణన... ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించిన వెంటనే పెట్టిన 'ఐదు తొలి సంతకాల' అమలుకు రంగం సిద్ధమైంది. కొత్త ప్రభుత్వ తొలి కేబినెట్ సమావేశంలోనే కీలక నిర్ణయాలపై ఆమోద ముద్ర పడింది. ఆంధ్రప్రదేశ్‌పై 'గంజాయి రాజధాని'గా పడిన ముద్ర తొలగించాలని ప్రభుత్వం సంకల్పించింది. గంజాయితోపాటు మాదక ద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలని నిర్ణయించింది. దీనికోసం ఐదుగురు మంత్రులతో కమిటీని నియమించింది. పెంచిన వృద్ధాప్య పింఛన్లను జూలై 1 నుంచి సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటి వద్దే పంపిణీ చేయించాలని నిర్ణయం తీసుకుంది. పోలవరం, అమరావతి సహా ఏడు అంశాలపై ఏడు శ్వేతపత్రాలను విడుదల చేయాలని నిశ్చయించింది. సోమవారం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన 'కూటమి' సర్కారు తొలి కేబినెట్ భేటీ జరిగింది. ఆ వివరాలను సమాచారశాఖ మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. వైసీపీ హయాంలో రాష్ట్రంలో గంజాయి, మాదకద్రవ్యాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిందనీ, కళాశాలలు, పాఠశాలలను కూడా ఈ మహమ్మారి వదిలిపెట్టలేదని కొలుసు

(మిగతా 2వ పేజీలో)



2లో

## గనులు, పర్యావరణం రెండు కళ్లు!


**ఖనిజ రంగంలో ఆత్మనిర్భరత సాధిస్తాం: కిషన్ రెడ్డి**



2లో

## శ్రీశైలం విద్యుత్ కేంద్రం నాలుగో యూనిట్‌కు టెండర్లు పిలవాలి..

**నిధులు ఎన్నయినా కేటాయిస్తాం, ప్రతిపాదనలు పంపండి: భట్టి**



2లో

## నాపై ఉన్న రైల్ రోకో కేసును కొట్టివేయండి

**హైకోర్టులో కేసీఆర్ పిటిషన్**



## నీట్ పీజీ పరీక్ష వాయిదాపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్న కేటీఆర్**

**ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందని వ్యాఖ్య**

**ఎన్డీయే అంటే నేషనల్ డిజాస్టర్ అలయెన్స్ అని కొత్త అర్థం**

## 'ఎమర్జెన్సీ' మాయని మచ్చ: ప్రధాని నరేంద్ర మోదీ

- కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మండిపాటు
- దేశాన్ని జైలుగా మార్చిన రోజులను కొత్తతరం మర్చిపోదు
- ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు పోరులంతా తీర్మానం చేయాలి
- ఆనాటి రోజులు పునరావృతం కాకూడదు
- వరుసగా మూడోసారి నెగ్గడంతో మా బాధ్యత మూడురెట్లు పెరిగింది
- ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- సభలో నినాదాలు కాదు.. అర్థవంతమైన చర్చలు జరగాలి
- 'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఎంపీలంతా కలిసి పనిచేయాలి



## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలిసిన హోంమంత్రి అనిత, పోలీసు ఉన్నతాధికారులు

ఉన్నారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన రాష్ట్ర క్యాబినెట్ భేటీకి హాజరైన పవన్ కల్యాణ్... అనంతరం టాలీవుడ్ నిర్మాతలతో సమావేశమయ్యారు.

# హామీల అమలుకు శ్రీకారం

అన్నారు. దీని నివారణకు చంద్రబాబు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని తెలిపారు. "రాష్ట్రంలో గంజాయి నియంత్రణకు తగు సూచనలు చేసేందుకు హోమ్,గిరిజన సంక్షేమం, విద్యాశాఖ, ఎక్సైజ్, వైద్యఆరోగ్యశాఖలకు చెందిన మంత్రులతో కమిటీని ఏర్పాటు చేయాలని కేబినెట్ నిర్ణయించింది" అని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును పునరుద్ధరిస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందని తెలిపారు. "గత వైసీపీ ప్రభుత్వం వైఎసఆర్ హెల్త్ యూనివర్సిటీగా దాని పేరు మార్చింది.



## శ్రీశైలం విద్యుత్ కేంద్రం నాలుగో యూనిట్‌కు టెండర్లు పిలవాలి..

**నిధులు ఎన్నయినా కేటాయిస్తాం, ప్రతిపాదనలు పంపండి: భట్టి**

నాగర్‌కర్నూల్/దోమలపెంట, జూన్ 24 : శ్రీశైలం ప్రాజెక్టు ఎడమ జల విద్యుత్ కేంద్రంలోని నాలుగో యూనిట్‌కు టెండర్లు పిలవాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అధికారులను ఆదేశించారు. రూ. 60 కోట్ల విలువైన హైడల్ పవర్ కోసం రూ. 2కోట్ల ఖర్చుకు వెనుకాడొద్దని హితవు పలికారు. నిధులు ఎన్నయినా కేటాయిస్తామని, ప్రతిపాదనలు పంపాలని చెప్పారు. సోమవారం ఆయన నాగర్‌కర్నూలు జిల్లా అమ్రాబాద్ మండలంలోని శ్రీశైలం భూగర్భ జలవిద్యుత్ కేంద్రాన్ని ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణతో కలిసి పరిశీలించారు.



## నాపై ఉన్న రైల్ రోకో కేసును కొట్టివేయండి: హైకోర్టులో కేసీఆర్ పిటిషన్

**2011లో రైల్ రోకో సందర్భంగా తనపై తప్పుడు కేసు పెట్టారన్న కేసీఆర్**

**15వ నిందితుడిగా చేర్చినట్లు వెల్లడి**

**రైల్ రోకోలో తాను పాల్గొనలేదని పేర్కొన్న కేసీఆర్**

**పిటిషన్‌పై రేపు హైకోర్టులో విచారణ**

పదమూడేళ్ల క్రితం రైల్ రోకో సందర్భంగా తనపై నమోదైన కేసును కొట్టివేయాలని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. 2011లో రైల్ రోకో సందర్భంగా తనపై తప్పుడు కేసు పెట్టారని అందులో పేర్కొన్నారు. తనను 15వ నిందితుడిగా చేర్చారన్నారు. తాను రైల్ రోకోలో పాల్గొనలేదని తెలిపారు. కాబట్టి ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసును కొట్టివేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ పిటిషన్?పై హైకోర్టు రేపు విచారణ జరపనుంది.




# పదేళ్లపాటు మోదీ అప్రకటిత ఎమర్జెన్సీ

**నైతికంగా ఓడిపోయినా మోదీలో అహంకారం తగ్గలేదు: ఖర్గే**

న్యూఢిల్లీ: ఎమర్జెన్సీపై ప్రధాని నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తిప్పికొట్టారు. అప్పట్లో ఇందిరా గాంధీ ఎమర్జెన్సీని ప్రకటించి అమలుచేస్తే, గత పదేళ్లలో నరేంద్ర మోదీ ఎమర్జెన్సీ ప్రకటించకుండానే అమలు చేశారని విమర్శించారు. మోదీ విధించిన అప్రకటిత అత్యవసర పరిస్థితికి సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు ముగింపు పలికారని పేర్కొన్నారు. ఈ మేరకు ఖర్గే సోమవారం 'ఎక్స్'లో పోస్టుచేశారు. ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇచ్చారని వెల్లడించారు. ఎన్నికల్లో నైతికంగా ఓడిపోయినప్పటికీ మోదీలో అహంకారం మాత్రం ఇంకా తగ్గలేదని మండిపడ్డారు. పరీక్ష పేపర్లు లీక్ కావడంతో యువత నష్టపోయారని, ప్రధాని మోదీ కనీసం సానుభూతి తెలపడం లేదని తప్పుపట్టారు. బెంగాల్‌లో జరిగిన రైలు ప్రమాదంపై మాట్లాడడం లేదని ఆక్షేపించారు.

# శ్రీవారి ఆలయానికి వచ్చే భక్తులు మనసు గెలుచుకునే విధంగా ఇంజనీర్ విభాగం వారి పనితీరు!!





**జనసముద్రం న్యూస్**

**ఏలూరు జిల్లా ప్రతినిధి జూన్ 24 ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి వచ్చే భక్తులకు హిందూ మతం సంస్కృతి సాంప్రదాయాలకు ఉట్టి పడే విధంగా ఆధ్యాత్మిక వాతావరణం దగ్గరగా ప్రకృతి సోయగాలు కనువిందు చేసేటట్టుగా ఆలయ ఇంజనీరింగ్ విభాగం వారు వాళ్ల యొక్క పని నేర్పరి తో స్థానిక అంబేద్కర్ బొమ్మ సెంటర్ నుంచి కొండపైన జంట గోపురాలు వరకు రోడ్డుకి విరువైపులా పచ్చని గార్డెన్ తో విద్యుత్ దీపాల అలంకరణతో ఆలయానికి వచ్చే భక్తులకు వారి మనసు హాయినిచ్చే విధంగా ప్రకృతి అందాలు తలపించే విధంగా గార్డెను వేయటం జరిగినది.అలాగే స్థానిక అంబేద్కర్ సెంటర్లో బస్టాండ్ వద్ద మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి , ఎంతో దూరం నుంచి ప్రయాణం చేసి వచ్చే స్త్రీలకు చాలా అవసరం... అలాగే పసర కోనేరు వర్ధ మరుగుదొడ్లు నిర్మించాలని భక్తులు కోరుతున్నారు






# 'ఎమర్జెన్సీ' మాయని మచ్చ: ప్రధాని మోదీ

**కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మండిపాటు**

**దేశాన్ని జైలుగా మార్చిన రోజులను కొత్తతరం మర్చిపోదు**

**ప్రజాస్వామ్యాన్ని కాపాడుకునేందుకు పౌరులంతా తీర్మానం చేయాలి**


**ఆనాటి రోజులు పునరావృతం కాకూడదు**

**వరుసగా మూడోసారి నెగ్గడంతో మా బాధ్యత మూడురెట్లు పెరిగింది**

**ప్రతిపక్షాలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**

**సభలో నినాదాలు కాదు.. అర్థవంతమైన చర్చలు జరగాలి**

**'వికసిత్ భారత్' లక్ష్య సాధనకు ఎంపీలంతా కలిసి పనిచేయాలి**



న్యూఢిల్లీ: ఎమర్జెన్సీ నాటి రోజులు భారతదేశ ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ అని ప్రధాని మోదీ కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడ్డారు. ఎమర్జెన్సీ పాలనకు మంగళవారం నాటికి 50 ఏళ్లు పూర్తవుతాయని గుర్తుచేశారు. ప్రజాస్వామ్యాన్ని అణచివేసి, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా తిరస్కరించి, దేశాన్ని జైలుగా మార్చిన ఆ రోజులను దేశంలోని కొత్తతరం ఎన్నటికీ మర్చిపోదని అన్నారు. ప్రజాస్వామ్యం, ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాపాడుకొనేందుకు పౌరులంతా తీర్మానం చేయాలని కోరారు. తద్వారా అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. తమ ప్రభుత్వం ప్రజాస్వామ్య పరిరక్షణకు కట్టుబడి ఉందని ప్రకటించారు. రాజ్యాంగం ప్రకారం సామాన్య ప్రజల కలలను నెరవేరుస్తామని స్పష్టం చేశారు. 18వ లోక్‌సభ సమావేశాల ప్రారంభానికి ముందు సోమవారం ప్రధాని మోదీ మీడియాతో మాట్లాడారు. మూడోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు దేశ ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చామని, తమ ప్రభుత్వ బాధ్యత మూడు రెట్లు పెరిగిందని భావిస్తున్నట్లు చెప్పారు. ప్రభుత్వం గతంలో కంటే మూడు రెట్లు కష్టపడి పనిచేస్తుందని, మూడు రెట్లు ఫలితాలను తీసుకొస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. "ప్రజాస్వామ్య పార్లమెంటరీ చరిత్రలో ఇదొక గర్వించదగ్గ, అద్భుతమైన రోజు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలిసారి నూతన పార్లమెంట్ భవనంలో ఎంపీలు ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ఈ సందర్భంగా కొత్త ఎంపీలకు నా అభినందనలు. సామాన్య ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే దిశగా కొత్త ఉత్సాహంతో సరికొత్త శిఖరాలను అధిరోహించేందుకు ఇదొక సువర్ణావకాశం. 2047 నాటికి వికసిత్ భారత్ అనే లక్ష్య సాధనకు మనమంతా కలిసి పనిచేద్దాం. అభివృద్ధి చెందిన భారత్ అనే సంకల్పాన్ని నెరవేర్చడానికి, ప్రజల విశ్వాసాన్ని బలోపేతం చేయడానికి మనం చేతులు కలపాలి" అని మోదీ పిలుపునిచ్చారు.

**ఏకాభిప్రాయంతో ముందుకు..**

ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు మెజార్టీ అవసరం అయినప్పటికీ, దేశాన్ని ముందుకు నడిపించేందుకు ఏకాభిప్రాయం చాలా ముఖ్యమని తాము విశ్వసిస్తున్నానని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. గత పదేళ్లుగా ఇదే సంప్రదాయాన్ని నెలకొల్పేందుకు తాము ప్రయత్నించామన్నారు. 140 కోట్ల మంది పౌరుల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చేందుకు అందరినీ కలుపుకొని ముందుకు సాగుతూ ఏకాభిప్రాయం సాధించడం ద్వారా దేశానికి సేవ చేయాలనేది తమ ప్రభుత్వ ప్రయత్నమని పేర్కొన్నారు. ఇదే సమయంలో 18వ సంఖ్య ప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. "18వ లోక్‌సభలో చాలామంది యువ ఎంపీలు ఎన్నికయ్యారు. భారతీయ సంప్రదాయాల ప్రకారం 18 సంఖ్యకు ఎంతో ప్రాముఖ్యం ఉంది. భగవద్గీతలో కర్మ, కర్తవ్యం, కరుణ సందేశాన్ని అందించే 18 అధ్యాయాలు ఉన్నాయి. పురాణాలు, ఉప పురాణాల సంఖ్య 18. దీనికితోడు దేశంలో చట్టపరమైన ఓటింగ్ వయస్సు 18 ఏళ్లు. అమృతకాల సమయంలో 18వ లోక్‌సభ ఏర్పాటు కావడం శుభసూచకం" అని అన్నారు.

**ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకోవాలి**

ప్రతిపక్షాల బాధ్యతను ప్రధాని మోదీ గుర్తుచేశారు. ప్రజలు బాధ్యతాయుతమైన ప్రతిపక్షాన్ని కోరుకుంటున్నారని చెప్పారు. ప్రజాస్వామ్య గౌరవాన్ని కాపాడుతూ, ప్రతిపక్షాలు వారి పాత్రను పూర్తిస్థాయిలో పోషించాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రతిపక్షం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నడుచుకుంటుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. సభలో నినాదాలకు బదులు అర్థవంతమైన చర్చలను ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. ఎంపీలందరూ సామాన్య ప్రజల అంచనాలను అధిగమించేందుకు ప్రయత్నించాలని మోదీ సూచించారు.



## నీట్ పీజీ పరీక్ష వాయిదాపై కేటీఆర్ తీవ్ర ఆగ్రహం

**కేంద్రం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారిందన్న కేటీఆర్**

**ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందని వ్యాఖ్య**

**ఎన్డీయే అంటే నేషనల్ డిజాస్టర్ అలయెన్స్ అని కొత్త అర్థం**

కేంద్ర ప్రభుత్వం అసమర్థత విద్యార్థుల పాలిట శాపంగా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. నీట్ పీజీ పరీక్ష వాయిదాపై ఆయన ఎక్స్ వేదికగా స్పందించారు. ఎన్డీయే ప్రభుత్వ నిర్ణయాలకు పొంతన లేకుండా పోయిందన్నారు. నీట్ పేపర్ లీకైనా... కేంద్రం జులై 6 నుంచి కౌన్సిలింగ్ నిర్వహిస్తోందన్నారు. ఆ తర్వాత ఎలాంటి కారణాలు చూపకుండా నీట్ పీజీ పరీక్షను వాయిదా వేసిందన్నారు. కేంద్రం అసమర్థతే దీనికి కారణమని ఆరోపించారు. ఎన్డీయే అంటే నేషనల్ డిజాస్టర్ అలయన్స్ అని కొత్త అర్థం చెప్పారు. అన్నింటికీ కారణం వారే అన్నారు. జూన్ 4న నీట్ యూజీ పరీక్ష లీక్ అయిందని... జూన్ 19న పరీక్షను క్యాన్సిల్ చేశారని తేదీలతో పాటు పేర్కొన్నారు. జూన్ 21న సీఎస్ఐఆర్ యూజీసీ నెట్ పోస్ట్ పోన్ చేశారని పేర్కొన్నారు. జూన్ 22న నీట్ పీజీటీని చివరి నిమిషంలో పోస్ట్ పోన్ చేసినట్లు ట్వీట్‌లో తెలిపారు.



# పాల బిల్లు కోసం రైతుల ఆందోళన

వెల్దండ,జూన్,25(జనసముద్రం న్యూస్) విజయ డెయిరీ లో గత రెండు నెలలుగా పాల బిల్లు రావడం లేదు అని రైతులు అందరూ తాండ్ర గెట్ రోడ్డు పై బైఠాయించడం జరిగింది,రైతు లు మాట్లాడుతూ పాల బిల్లు కాకుంటే మా కుటుంబం పరిస్థితులు ఎలా గడుస్తాయి,ఒక్కొక రైతు కు కనీసం 50000 వేల రూపాయలు పైగా రావాలి అని రైతులు వాపోయారు పాల బిల్లు రాకుంటే రైతు లు పెద్ద ఎత్తున %మీూా% ఆఫీస్ ముట్టడి పిలుపునిస్తాము అని పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో రైతు లు తాండ్ర,పోతెపల్లి,జూపల్లి రైతులు పాల్గొన్నారు,కుమ్మరి హనుమంతు,సంతోష్ రెడ్డి , మల్లేష్ , కృష్ణ ,జంగయ్య , వివిధ పార్టీ ల నాయకులు బిఎస్పీ అసెంబ్లీ ఇంచార్జ్ ఎట్టి ఆంజనేయులు, మరియు తాండ్ర మాజీ ఉపసర్పంచ్ %దీ=ూ% నాయకుడు మైబు, టిడిపి రాష్ట్ర నాయకులు ఆనంద్,బొట్టె శ్రీను, ముద్రకోళ్ళ శివయ్య కమ్మరి రంగయ్య,తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో కోట్ల విలువచేసే భూములు కబ్జా

## భారీ ఎత్తున అక్రమ నిర్మాణాలు పట్టించుకోని అధికారులు.

జనసముద్రం న్యూస్ మహేశ్వరం ప్రతినిధి: మహేశ్వరం మండలం లోని పలు గ్రామాల్లో కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు కబ్జాకు గుర వు తున్నాయని, మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే సహ కారంతో అక్రమార్కులు ఎక్కడ పడితే అక్కడ అక్రమనిర్మాణాలు చేపడు తున్నారని మహేశ్వరం ఎం పి.పి. ఆర్. సునితా అంధ్యానాయక్ ఆరోపించారు. సోమవారం ఎం.పి.పి. చాంబర్ లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మన్సాన్పల్లి సర్వే నెంబర్ 136, 140 లోని ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు జరుగు తున్నా రెవెన్యూ యంత్రాంగం పట్టించు కోవడం లేదని అన్నారు. కల్వ కోల్. గంగారం, తుమ్మలూర్, నాగిరెడ్డిపల్లి, ఉప్పు గడ్డ తండ లో మట్టి మాఫియా విజృంభించి పెద్ద ఎత్తున మట్టి తరలిస్తున్నారని. అధికారులు మామూళ్లకు అలవాటు పడి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఈ విషయం పై ఉన్నత అధికారులు స్పందించి ప్రభుత్వ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్చేశారు. మన్సాన్ పల్లి వద్ద నిర్మించిన రెండు పడక గదుల ఇళ్లలో స్థానికేతరులకు అనర్హులకు బి. ఆర్. ఎస్. నాయకులకు, అవకాశం ఇచ్చారని విచారణ జరిపించి పేదలకు న్యాయం చేయా లని లేని పక్షంలో రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తామని అన్నారు, ఎన్నికల ముందు మండలంలో అన్ని కులాల సంఘాలకు స్థలాలు కేటాయించి ఎన్నికల్లో లబ్ధి పొందారని, కుల సంఘాలకు ఎలాంటి సర్టిఫికెట్లు ధ్రువ పత్రాలు ఇవ్వలేదని విమర్శించారు.



## హుస్నాబాద్ పట్టణంలో పలువురిని పరామర్శించిన వొడితల సతీష్ కుమార్.

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ జూన్ 24: హుస్నాబాద్ పట్టణం లో రేణుక ఎల్లమ్మ తల్లి టెంపుల్ ఛైర్మెన్ పూదరి లక్మినారాయణ తల్లి పూదరి వజ్రమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి హాజరైన మాజీ శాసన సభ్యులు.వార్త విలేకరి రవి గారి తండ్రి రంగయ్య గారు ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి.భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామం బీ ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు చీకట్ల జ్యోతి గారి భర్త చీకట్ల సురేందర్ ఇటీవల మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన వొడితల సతీష్ కుమార్.



## ఎంపీపీ ని శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మాజీ శాసన సభ్యులు

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ జూన్ 24:హన్మకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో ఎంపీపీ జక్కుల అనిత రమేష్ జన్మదినం సందర్భంగా ఈరోజు మాజీ శాసనసభ్యులను కలిసి ఆశీర్వాదం తీసుకున్న ఎంపీపీ గారు వారికి శాలువతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన మాజీ శాసన సభ్యులు వొడితల సతీష్ కుమార్.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర స్థాయి విద్యా , వైజ్ఞానిక , రాజకీయ శిక్షణా తరగతులను జయప్రదం చేయండి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్, మచ్చ రమేష్

జన సముద్రం న్యూస్ కరీంనగర్//ప్రతినిధి సతీష్ పల్లె// కరీంనగర్ లో జరగబోయే ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర స్థాయి విధ్యా , వైజ్ఞానిక , రాజకీయ శిక్షణ తరగతులు ను జయప్రదం చేయాలని %ూ×ూఖీ% జిల్లా అధ్యక్షకార్యదర్శులు రామారపు వెంకటేష్,మచ్చ రమేష్ లు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ.. ఈ నెల 25,26,27 తేదీల్లో కరీంనగర్ లోని పెద్దపల్లి బైపాస్ లో గల ట్రినిటీ ఇంజినీరింగ్ కళాశాల సెమినార్ హల్ లో %ూ×ూఖీ% రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సంక్షేమాన్ని పూర్తి విస్మరిస్తూ విద్యార్థి వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని ఆయన విమర్శించారు. కేంద్రంలోని బిజెపి జాతీయ నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చి విద్యను కార్పొరేటి కరణ, కాషాయీకరణ, చేయడానికి ఈ జాతీయ నూతన విద్యా విధానం తీసుకొచ్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ విభజన హామీల్లో తెలంగాణకు రావలసిన నవోదయ పాఠశాల, కేంద్రీయ విద్యాలయలు, ఐఐటి ఐఎఎం లాంటి అనేక అనేక విద్యాసంస్థలు తెలంగాణ కేటాయించకుండా తెలంగాణ విద్యార్థుల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం కక్షపూరితాంగ వ్యవహరిస్తుందని ఆయన అన్నారు.నీట్ పరీక్షలో పేపర్ లీక్ అవకతవకలు జరిగాయని దేశమంతా ఆందోళనలు జరుగుతున్న నేపథ్యాన్ని మరవక ముందే దేశవ్యాప్తంగా నిర్వహించిన యుజీసి- ఎన్ఎటి UGC-NET పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించడం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడాడమేనని ఆందోళన వ్యక్తం చేశారు. నీట్ పరీక్ష లో మొత్తం 23 లక్షల 33 వేల 297 మంది, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో మొత్తం 11 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారని, యుజీసి-ఎన్ఎటి రద్దు చేయడం వెనుక నీట్ అవకతవకలను మరిపించడం కోసమేననే అనుమానాలు కలుగుతున్నాయని ఆరోపించారు. నీట్, యుజీసి-ఎన్ఎటి పరీక్షలో జరిగిన అవకతవకలపై సుప్రీంకోర్టు జడ్జ్ చేత న్యాయ విచారణ జరిపించాలని, పరీక్ష కుంభకోణంకు బాధ్యత వహిస్తూ వెంటనే నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి రాజీనామా చేయాలని, కేంద్ర పరీక్షల నిర్వహణ బాధ్యత రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ 7000 కోట్ల రూపాయల పెండింగ్ బకాయిలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు .ప్రభుత్వ విశ్వవిద్యాలయాలన్ని సమస్యలతో సతమతం అవుతుంటే కనీస వసతి లేక విశ్వవిద్యాలయాలన్నీ విలియతాండంవం చేస్తుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నేరెత్తినట్టుగా




వ్యవహరిస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 8 నెలలు. గడుస్తున్నప్పటికీ కనీసం విద్యార్థులకు ఇచ్చినటువంటి ఏ ఒక్క హామీను కూడా అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. పాఠశాలలు, కళాశాలలు ప్రారంభమైన నేపథ్యంలో కనీసం పాఠశాలలు కళాశాలలకు కనీస మౌలిక సదుపాయాలు లేక మంచినీటి సౌకర్యం మరుగుదొడ్లు మూత్రశాలలో అనేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఇక్కట్లు పడుతుంటే ప్రభుత్వాలు గానీ ప్రభుత్వ అధికారులు గానీ పట్టీ పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం అని అన్నారు. ఒక వైపు ప్రభుత్వ పాఠశాల మెరుగుపరుస్తాం అని చెబుతూనే కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలకు విచ్చలవిడిగా పర్మిషన్ ఇస్తూ ఫీజులు దండుకోమని చెబుతున్నటువంటి ప్రభుత్వం ముమ్మాటికి విద్యార్థి వ్యతిరేక ప్రభుత్వమే అని అన్నారు. ఇప్పటికే కార్పొరేట్ ప్రవేట్ పాఠశాలలో లక్షల రూపాయలు ఫీజులు రూపంలో వసూలు చేస్తున్న జిల్లాలో ఉన్నటువంటి అధికారులు స్పందించకపోవడం వలన విద్యార్థుల తల్లిదండ్రులు దగ్గర్నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నటువంటి కార్పొరేట్ ప్రవేట్ విద్యా సంస్థల పైన చర్యలు తీసుకోని ఫీజుల నియంత్ర చట్టాన్ని అమలు చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు, ఈ శిక్షణ తరగతుల్లో ప్రస్తుతం కేంద్రం లో, రాష్టంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై చర్చించి భవిష్యత్ విద్యార్థి కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని అని ఒక ప్రకటనలో తెలిపారు.

# చెల్పూర్ హనుమాన్ సాక్షిగా ప్రమాణానికి సిద్ధమా

## పొన్నం పై ఆరోపణలు చేస్తే సూర్యుడి పై ఉమ్మేసినట్లు కౌశిక్ రెడ్డికి ప్రణవ్ సవాల్

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ //ప్రతినిధి సతీష్ పల్లె//జూన్ 24:పబ్లిసిటీ కోసమే మంత్రిపై కౌశిక్ రెడ్డి ఆరోపణలుఆరోపణలు చేయడం కాదు ఆధారాలుంటే తీసుకురాగైలెన్స్ ప్రకారమే నడుచుకుంటున్నామని ఎన్టీపీసీ. స్పష్టం చేసింది.కాంగ్రెస్ ఇచ్చిన హామీలు తప్పకుండా నెరవేరుస్తాంమొన్న రెడ్ బుక్, నిన్న బ్లాక్ బుక్, రేపు పింక్ బుక్ పెట్టుకకౌశిక్ రెడ్డి డబ్బులు వసూలు చేసినట్లు మా దగ్గర ఆధారాలు ఉన్నాయి...బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఉద్యోగాల పేరా, ఇసుక మాఫియా, రైస్ మిల్లర్ల వద్ద నుంచి డబ్బులు వసూలు చేశారని, దానికి సంబంధించిన పూర్తి ఆధారాలతో మంగళవారం ఉదయం 11 గంటలకు హుజురాబాద్ నియోజకవర్గం లోని చెల్పూర్ ఆంజనేయస్వామి వద్దకు వస్తున్నామని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా డబ్బులు తీసుకోలేదని వచ్చి ప్రమాణం చేయాలని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితల ప్రణవ్ సవాల్ విసిరారు.సోమవారం హుజరాబాద్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌశిక్ రెడ్డి కి హుజురాబాద్ నియోజకవర్గం లో పబ్లిసిటీ కోసమే మంత్రి పొన్నం ప్రభాకర్ పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఫ్లై యాష్ స్కాంలో గతంలోనే కౌశిక్ రెడ్డికి సమాధానం




చెప్పామని, ఇప్పటికైనా ఆధారాలు ఉంటే తీసుకొని రావాలని ఆయన డిమాండ్ చేశారు. ఫ్లై యాష్ రవాణాలో స్కామ్ జరిగి ఉంటే ఆధారాలు మీడియా ముందుకు తీసుకురావాలి తప్పా ఆధారాలు లేకుండా నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పొన్నం ప్రభాకర్ ఉద్యమ నాయకుడని కౌశిక్ రెడ్డి ఉద్యమ ద్రోహి అని అన్నారు. ఫ్లై యాష్ విషయంలో రోడ్డు హైవే అథారిటీ వాళ్లు టెండర్ చేసి మరి రవాణా కొనసాగిస్తున్నారని అన్నారు. నిజంగా ఓవర్ లోడ్ తో వెళితే ఎన్టీపీసీ వద్దకు వెళ్లి అధికారులను నిలదీయాలన్నారు.







## సీఎం రేవంత్ రెడ్డి ఎమ్మెల్యే కుంభంలకు పాలాభిషేకం చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-రైతు రుణమాఫీ ప్రక్రియను ప్రారంభించి ఆమోదం తెలిపిన రాష్ట్ర క్యాబినెట్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి 10 ఏళ్ల కలను రైతు రుణమాఫీ నీ కేవలం 6 నెలల లోపే పూర్థి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.కావున రైతుల పట్ల కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి ఉన్న అభిమానాన్ని ప్రేమను చాటుకుంటూ సోమవారం రోజున రాఘవపురం గ్రామంలో రైతు బాంధవులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు పాలభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారు అగమయ్య గౌడ్,నాయకులు రక్తన్ని కృష్ణ,అంబటి చంద్రయ్య,కృష్ణ,కోర్ని చంద్రయ్య,యాదగిరి,కిషోర్,శ్రీకాంత్,అశోక్,పాండు,సంతోష్,కిషన్,రవి మరియు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## ఏకకాలంలో రుణమాఫీ చేయడం అభినందనీయం

## కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణావత్ శంకర్ నాయక్



వెల్దండ,జూన్,25(జనసముద్రం న్యూస్) తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల విషయంలో వెనుకడుగు వేసే వ్యక్తి కాదని, నిరంతరం రైతుల శ్రేయస్సు కోసం పనిచేసే వ్యక్తి అని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బాణావత్ శంకర్ నాయక్ అన్నారు,రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీని చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించడంతో,శంకర్ నాయక్ ఆనందం వ్యక్తం చేశారు,అలాగే రైతుల జీవితాల్లో వెలుగులు నిం పేందుకై సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం 31 వేల కోట్లతో ఏకకాలంలో రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2006లో ఒకేసారి రుణమాఫీ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అప్పటి నుండి ఏ ప్రభుత్వం కూడా రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన దాఖలు లేవని, ఇప్పుడు మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏకకాలంలో రుణమాఫీకి మంత్రివర్గం ఆమోదించడం హర్షనీయమన్నారు. ప్రభుత్వం గతంలోనే ప్రకటించినట్లుగా ఆగస్టు 15వ తేదీ లోగానే రుణమాఫీ ప్రక్రియను పూర్తి చేయడానికి ఏర్పాట్లు చేస్తుందన్నారు. రుణమాఫీతో రైతు సంక్షేమ అమలుకు అపన్న హస్తం అందిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రి మండలికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# తృటిలో తప్పిన ఘోర ప్రమాదం

జనసముద్రం న్యూస్ జూన్ 24.వనపర్తి జిల్లా పానుగల్ మండలం బుసిరెడ్డిపల్లి గ్రామానికి కొమారి లక్ష్మినారయాణ అంజనేయులు బొలిగట్టు చెరువు కట్ట పై ట్రాక్టర్ తోలుతు ప్రమాదవశాతు కట్టపైనుండి కిందపడి బోల్తాకొట్టినది గాయపడిన డ్రైవర్ ను చికత్స నిమిత్తం ఏరియా ఆసుపత్రి వనపర్తి కి108 అంబలెన్సులో తరలించారు, ఈ ట్రాక్టర్ లో డ్రైవర్ ఒక్కడే వుండటం వల్ల ఘోర ప్రమాదం తప్పింది.ఈ చెరువు కట్ట వొంపులు తీరిగి వుండటంచేత వాహణాలకు రాకపోకలకు ప్రమాదంగా వున్నది, ఇలాంటి సంగటనలు జరుగుతే భారిగా ప్రాణ నష్టం జరిగే అవకాశం వుంది, అధికారులు త్వరగా ఈ సమస్యను పరిష్కరించాలి అన్ని బుసిరెడ్డిపల్లి గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# బీబీనగర్ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి టంటం వెంకటేష్ అకాల మృతి పార్టీకి తీరని లోటు

## - సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ పట్టణ సిపిఎం పార్టీ కార్యదర్శి టంటం వెంకటేష్ అకాల మృతి పార్టీ తీరని లోటని సిపిఎం జిల్లా కార్యదర్శి యండి.జహంగీర్ అన్నారు.సోమవారం సిపిఎం బీబీనగర్ టౌన్ కార్యదర్శి టంటం వెంకటేష్ అకాల మృతికి సిపిఎం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున జిల్లా మండల నాయకత్వం పాల్గొని సంతాపాన్ని ప్రకటించి వారి భౌతిక కాయానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించిన అనంతరం యండి.జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ 2006 సంవత్సరంలో టంటం వెంకటేష్ సిపిఎంలో చేరి బీబీనగర్ పట్టణం,మండలంలో నిర్వహించిన అనేక కూలీ,భూమి,సంఘటిత,అసంఘటిత కార్మికుల హక్కుల కోసం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పోరాటాలలో ముందుండి పని చేశారని అన్నారు.గత ఆరు సంవత్సరాలుగా సిపిఎం పట్టణ కార్యదర్శిగా పని చెస్తు పట్టణ అభివృద్ధి కోసం,ఇల్లు ఇళ్ల స్థలాల కోసం అనేక కార్యక్రమాలు తీసుకొని పోరాడాడని,స్థానిక యువతీ యువకులకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాలు ఇవ్వాలని నిర్వహించిన పోరాటాల్లో ముందుండి పోరాడని వారి అకాల మృతి సిపిఎం కు,ప్రజా పోరాటాలకు తీరని లోటని వారి మృతికి సంతాపం ప్రకటించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని జహంగీర్ తెలియజేశారు.వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ మాట్లాడుతూ వెంకటేష్ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శిగా మండలంలో వ్యవసాయ కూలీల కూలీ రేట్ల పెంపు కోసం,ఇండ్లు,ఇండ్ల స్థలాలు,రేషన్ కార్డులు,పెన్షన్స్ కోసం అనేక కార్యక్రమాలు నిర్వహించారని,జాతీయ గ్రామీణ ఉపాధి హామీ అమలు కోసం,అందరికీ పనికోసం 200 రోజుల పని కోసం,రోజు కూలీ 600 రూపాయల కోసం,చట్ట పరిరక్షణ కోసం కూడా వెంకటేష్ ముందుండి పోరాడుతున్నారని వారి మృతి వ్యవసాయ కూలీలకు,ఉద్యమానికి తీరని లోటని వారి మృతికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని ప్రకటిస్తున్నామని అన్నారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరు మల్లేశం,దాసరి పాండు,జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ,గడ్డం వెంకటేష్,మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ,వీర్లపల్లి ముత్యాలు,సంగీత దర్శకుడు మద్దూరి ఐలయ్య,సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు,మండల,పట్టణ కమిటీ సభ్యులు కందాడి దేవేందర్ రెడ్డి,ఎరుకల బిక్షపతి,ఎస్.డి. ఉమర్,పొట్ట యాదమ్మ, ఎల్లంల సత్యనారాయణ,బాలబోయిన జంగయ్య,రెసు రామచంద్రారెడ్డి, నాయకులు ఎర్రోళ్ల రంజిత్, ఓవల్దాస్ హరికృష్ణ,కొండల్,మంద యాదగిరి,సిలువేరు రమేష్ ,చెల్లెమల శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మరో తెలంగాణ ఉద్యమ సంస్థ పోరాటానికి శ్రీకారం చుట్టింది.

జన సముద్రం న్యూస్ జూన్ 23 మహబూబాబాద్ జిల్లాలో మరో తెలంగాణ ఉద్యమ సంస్థ పోరాటానికి శ్రీకారం చుట్టింది ఎన్నో బలిదానాల సాక్షిగా ఏర్పడినదే తెలంగాణ తెలంగాణ వచ్చి ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని నీళ్లు నిధులు నియామకాలు అంటూ ప్రజలతో ఆడుకుంటున్న ప్రభుత్వాలు కొట్లాడు తెచ్చుకున్న తెలంగాణ వల్ల ప్రజలకు ఒరిగిందేమీ లేదని మరో ఉద్యమ సంస్థ ముందుకు వచ్చింది ఎక్కడ ప్రజలకు అన్యాయం జరిగినా ప్రజల పక్షాన నిలబడి ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అంటున్న మరో ఉద్యమ సంస్థ మానుకోట రాళ్ల సాక్షిగా , తెలంగాణ నవ నిర్మాణ సభ పేరుతో నూతన ఉద్యమ సంస్థ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంస్థకు కన్వీనర్ గా కొమురవెంకన్న , కో కన్వీనర్ గా కల్తీ వీరస్వామి, తోపాటు మరో 9 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న తెలంగాణ ఉద్యమ నేత డోలి సత్యనారాయణ మాట్లాడుతూ,, తెలంగాణలో సామాజిక న్యాయం ద్వారానే ప్రజలకు మేలు ఏ అవకాశం ఉన్నదని అన్నారు. ఆరు దశాబ్దాల కాలంగా తెలంగాణ ఉద్యమం అనంతరం సాధించిన భౌగోళిక తెలంగాణలో ప్రజలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. నిధులు నీళ్లు నియామకాలే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ సాధన కోసం వేలమంది బలిదానం చేశారన్నారు. తెలంగాణ సాధించిన తర్వాత ఎక్కడ వేసిన గొంగడి అక్కడ నె ఉందని ఏ లక్ష్యంతో నైతే తెలంగాణ ఉద్యమం ఆరంభమైందో తెలంగాణ సాధించిన తర్వాత ఆ లక్ష్యాలు ఏవి నెరవేరలేదని. అన్నారు అన్ని వర్గాల ప్రజలకు రాజకీయంలో భాగస్వామ్యం ఉండాలన్న , ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నా, సామాజిక తెలంగాణ సాధించడమే ప్రధాన లక్ష్యంగా తెలంగాణ నవ నిర్మాణ సభ ఆవిర్భవించింది అన్నారు. తెలంగాణ నవనిర్మాణ సభ కన్వీనర్ కొమిరే వెంకన్న మాట్లాడుతూ ప్రజలు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ కలలు నెరవేరకపోగా తెలంగాణ అస్తిత్వం మరింత దిగజారిపోయింది. తెలంగాణలో వేలాదిమంది ఆత్మ బలిదానాలు చూసి తెచ్చుకున్న తెలంగాణ అచ్చం భారతదేశ స్వాతంత్రం తెల్లదొరల నుండి నల్ల దొరలకు అధికార మార్పిడి జరిగినట్టే సీమాంధ్ర వలస పాలకులైన సంపన్న వర్గాలు దొరలు పోయి తెలంగాణ తెలంగాణ దొరల చేతికి అధికారం బదలాయించినట్టయిందన్నారు. దీనివల్ల ప్రజల ఆకాంక్ష అయిన నిధులు నియామకాలు పగటి కలలుగానే మిగిలిపోయాయి. పదేళ్ల తెలంగాణ దొరల తెలంగాణ దొరల పాలనలో ఎస్సీ ఎస్టీ బీసీలు సంక్షేమ పథకాలపై ఆధారపడి బతుకు జీవుడా అంటూ జీవనం కొనసాగిస్తున్నారు అన్నారు. పెనం నుండి పొయ్యిలో పడ్డ సామెతల ఉన్నది తెలంగాణ ప్రజల స్థితిగతులు మారాలంటే మరో తెలంగాణ ఉద్యమానికి పునాదులు వేయవలసిన ఆవశ్యకత ఉందని, లేదంటే తెలంగాణ ప్రజలు దిగజారిపోయి బతకవలసిన పరిస్థితి ఉంటుందని తెలిపారు. ఇప్పటికైనా ఎస్సీ ఎస్టీ బీసీలు అనగారిన వర్గాలు ఒక్కతాటిపై పోరాడి రాజ్యాధికారి రాజ్యాధికారమే లక్ష్యంగా సామాజిక న్యాయం కోసం సమర శంఖం పూరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో, జెమిని సాంస్కృతిక వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఎల్ వెంకన్న. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీశైలం, తెలంగాణ విద్యావంతల వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు విశ్వ, కమిటీ సభ్యులు వసంతరావు ఈర్ల సాగర్, జగన్మోహన్, కవిత తదితరులు పాల్గొన్నారు.









# కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ,సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి లకు పాలాభిషేకం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పాలాభిషేకం.ఎమ్మెల్యే ఎలక్షన్ల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ నిర్ణయం తీసుకున్న సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం రోజున కొండమడుగు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి సోనియమ్మకి,రాహుల్ గాంధీకి,సీఎం రేవంత్ రెడ్డికి,మరియు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి పాలభిషేకం చేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో కొండమడుగు మాజీ సర్పంచ్ కడెం లతా రాజేష్ బాబు,ఉపసర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్,మాజీ సింగిల్ విండో చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి,దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ దేశముత్యాలు గౌడ్,రైతులు పాల మల్లయ్య,మంద పెంటయ్య,పెంటబోయిన రాము,పెంటబోయిన నరసింహ,రాముడి ఎల్లారెడ్డి,మంద మాధవులు,కోలన్ సాయి రెడ్డి,ఆపిడి నర్సిరెడ్డి,పల్లె మల్లారెడ్డి,పల్లె జంగారెడ్డి,ముదిరాజ్ దేవస్థాన కమిటీ చైర్మన్ అరిగే వెంకటేష్,వాకిటి చంద్రశేఖర్ రెడ్డి,మాజీ దేవస్థాన కమిటీ చైర్మన్ బండమీద జంగయ్య గౌడ్,పెంటబోయిన రాము,గుండె పాండు,గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎరుపుల ప్రేమ్ రాజ్,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తోట మహేష్,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు కడెం బక్కయ్య,మాజీ వార్డ్ సభ్యులు బండమీది జ్యోతి శ్రీరామ్ గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు మంద నాగేంద్రబాబు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు అరిగే పోశయ్య,మాజీ వార్డ్ సభ్యులు మంద నాగేంద్రబాబు,ఎరుపుల ప్రేమ్,బొబ్బిలి అంజయ్య,దుమ్మిడికే బాల నరసింహ,కొంగల్ నర్సింగ్ రావు,వుల్సి ప్రసాద్,భాషబోయిన బాలరాజు,ఎరుపుల ముత్యాలు,మీసాల నరసింహ ,పెంట పోయిన వేణు,కడెం కిరణ్,పెట్టబోయిన పెంటి,మంద భాస్కర్,గంజి లింగస్వామి,ఎరుకల శివ,ఆదం బాయ్,కమలమ్మ,శివులు మరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.





# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి టంటం వెంకటేష్ అకాల మరణం చెందారు.ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎంపీటీసీ -2 గోలి నరేందర్ రెడ్డి వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి వారి కుటుంబానికి 10000 /- రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు.ఈ కార్యక్రమంలో హాలియా దాసరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు టంటం జహంగీర్,ఎంపిటిసి-3 టంటం భార్గవ్,మాజీ వార్డు సభ్యులు టంటం రాఘవేందర్,నాయకులు పిట్టల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రానికి చెందిన సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి టంటం వెంకటేష్ నిన్న అకాల మరణం చెందడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్ గౌడ్ వారి కుటుంబాన్ని కలిసి పరామర్శించి వారి కుటుంబానికి 10000/-రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.



# లాటరీ ద్వారా క్యాటరింగ్ టెండర్లు కేటాయించాలి

## టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు కలెక్టర్ కు వినతి

జనసముద్రం : జూన్ 24 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కు వినతి...ప్రభుత్వ గురుకులాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చేసే వారికే క్యాటరింగ్ టెండరు కేటాయించాలని టిజిపిఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు అన్నారు.ఈ మేరకు టి జి పి ఏ జిల్లా అధ్యక్షులు సిలుముల సంజివ్ తో పాటు సోమవారం జిల్లా కలెక్టర్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం దార మధు మాట్లాడుతూ,తక్కువ ధరకు టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహార పదార్థాలను పిల్లలకు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు. నాసిరకం ఆహారపదార్థాల వలన విద్యార్థులు అస్వస్థతలకు గురై కొన్ని సందర్భాల్లో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాణ్యతలేని వస్తువులను సరఫరా చేసే వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని,పిల్లల ప్రాణాలను లెక్కచేయని వారిని సంఘవిద్రోహులుగా గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లాటరి పద్దతి ద్వారా కాంట్రాక్టరులను ఎంపిక చేయాలని దార మధు కోరారు, కలెక్టర్ సానుకూలంగా స్పందించారు,ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా కోశాధికారి దుర్గం కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి మెరుగు తిరుపతి,జిల్లా కార్యవర్గ సభ్యులు,మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల తల్లిదండ్రుల కమిటి అధ్యక్షులు సుంచు మల్లేశం,జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ కుమార్ లు పాల్గొన్నారు.




# ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్

**-అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎల్ఓసి లను మంజూరు చేసిన ఎమ్మెల్యే కుంభం**

**-పేదలకు,అనారోగ్యంతో బాధపడుతున్న వారికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుంది:పంజాల ఆంజనేయులు గౌడ్**

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామానికి చెందిన ఎరుకలు భాస్కర్ గౌడ్ రూ.250000,ఎరుకలి మంజుల రూ.215000,తల్లారి శివకుమార్ రూ.165000 గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతున్నారు.విరికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మంజూరు చేసిన ఎల్ఓసి లను అందజేసిన కొండమడుగు గ్రామ శాఖ అధ్యక్షులు పంజాల ఆంజనేయులు గౌడ్ మరియు గ్రామ మాజీ సర్పంచ్ లత రాజేష్ బాబు,మాజీ ఉప సర్పంచ్ రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్,దేవస్థాన కమిటీ చైర్మన్ దేశం శ్రీనివాస్ గౌడ్,మాజీ సింగల్ విండో చైర్మన్ ప్రస్తుత డైరెక్టర్ వాకిటి సంజీవరెడ్డి,మరియు మాజీ ఎంపీటీసీ దేశం ముత్యాలు గౌడ్,మాజీ వార్డ్ నెంబర్లు,మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు,మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు జన సమితి పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.




# బాల్యం పై పుస్తకాల భారం

జనసముద్రం న్యూస్ జూన్ 24వనపర్తి జిల్లా పెబ్బేర్ టౌన్నూతన విద్యా సంవత్సరం ప్రారంభమైన తరుణంలో విద్యార్థులపై మళ్లీ బ్యాగు భారం మొదలైంది. అడు తూ పాడుతూ చదువుకో వాల్సిన వయసులో పుస్త కాల భారం విద్యార్థులకు శాపంగా మారుతోంది,ఏటా పై తరగతికి వెళ్తుంటే పుస్తకాల సంఖ్య కూడా పెరుగుతోంది. ప్రైవేటు స్కూళ్లలో పిల్లలు బ్యాగు నిండా పుస్తకాలతో నాలు గైదు అంతస్తుల మెట్లు ఎక్కేందుకు నానా తంటాలు పడుతున్నారు,ఫలితంగా పట్టుమని 15 ఏళ్లు నిండక ముందే చాలా మంది నడుము, మెడ నొప్పి, కండరాల సమస్యల తో సతమతమవుతు న్నారువిద్యార్థులకు గుణాత్మక నైపుణ్యత విద్యను అందించాలని విద్య హక్కు చట్టం చెబుతున్న ప్రైవేటు విద్యాసంస్థల యాజమా న్యం పట్టించుకునే పాపాన పోలేదుపుస్తకాల భారం తగ్గించాల ని,2006లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకొచ్చిన ప్పటికీ, వాటిని అమలు చేయడం లేదు దీంతో విద్యార్థులు అవస్థలు పడుతూనే ఉన్నారు.

## కమ్మ సంఘం ఆధ్వర్యంలో ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు కు ఘన నివాళులు

**చందానగర్ డివిజన్ పరిధిలోని జిఎస్ఎం మాల్ లో గల మధుర బాంక్వెట్ హాల్ లో పటాన్ చెరువు, శేరిలింగంపల్లి, మియాపూర్, బీహెచ్ఈఎల్ కమ్మ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన స్వర్గీయ ఈనాడు గ్రూప్ సంస్థల అధినేత చెరుకూరి రామోజీరావు సంస్మరణ సభలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు కమ్మసంఘం సభ్యులతో కలిసి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే , కమ్మవారి సేవా సంఘాల సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి 21 జూన్ జన సముద్రం న్యూస్ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ఈనాడు గ్రూపు సంస్థల అధినేత చెరుకూరి రామోజీ రావు మృతి తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింది అని, ఆయన మరణం చాలా బాధాకరమని తెలుగు ప్రజలకే కాదు దేశానికి తీరని లోటు అని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు.జీవితంలో ఎన్నిఒడిదొడుకులు ఎదురైన తాను ఎంచుకున్న ప్రతి రంగంలో విజయం సాధించిన పద్మ విభూషన్ అవార్డు గ్రహీత చెరుకూరి రామోజీ రావును ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఎన్నో సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూనే తన సంస్థల ద్వారా ప్రత్యక్షంగా , పరోక్షంగా లక్షలాది మందికి జీవనోపాధి కల్పించిన ఘనత రామోజీరావు కే దక్కుతుంది అని, దేశానికి అన్నం పెట్టే రైతులకు అన్ని విధాలుగా చేదోడువాదోడుగా ఉంటూ వారికి సలహాలు ఇచ్చేందుకు అన్నదాత పత్రిక ను స్థాపించి కోట్లాది రైతుల జీవితాల్లో వెలుగులు నింపిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. రామోజీ ఫిలిం సిటీ ని నిర్మించి ప్రపంచ స్థాయి గుర్తింపు తీసుకురావడం తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు.తెలుగు మీడియా రంగంలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించుకున్నరు రామోజీ రావు. ఈనాడు దినపత్రిక ద్వారా తన కలంతో ఒక సమాజాన్ని ప్రభావితం చేసిన ఆయన ఇక లేని లోటు ఎప్పటికీ పూడ్చలేనటువంటిది తన లాంటి దార్శనీకులు నూటికో కోటికో ఒకరు ఉంటారు. తెలుగు మీడియా రంగంలో తనకంటూ ఒక అధ్యాయాన్ని లిఖించారు రామోజీ రావు. ఆయన మన మధ్యన ఇక లేరు అన్న వార్త నన్ను ఎంతగానో బాధించింది. ఆ మహనీయుడి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ, వారి కుటుంబ సభ్యులకు, అభిమానులకి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నాను.సాధారణ వ్యక్తిగా ప్రారంభమైన ఆయన జీవితం అందరికీ ఆదర్శం. నిరంతర శ్రమ, నిత్యం కొత్తదనం కోసం తపన, చెదరని ఆత్మస్థైర్యం, నిబద్ధత, క్రమశిక్షణ కలగలిసిన గొప్ప వ్యక్తి రామోజీ రావు.తెలుగు వాడి సత్తాను యావత్ ప్రపంచానికి చాటి చెప్పిన రామోజీరావు చిరస్మరణీయులు. పత్రిక, టీవీ, సినిమా తదితర రంగాల్లో రామోజీరావు సాధించిన విజయాలు ఆయనకు మాత్రమే కాకుండా యావత్ తెలుగు జాతికి గర్వకారణం. అక్షరానికి సామాజిక బాధ్యత ఉందని నిరూపించారు. సమాజ హితం కోసం మీడియా ద్వారా కృషి చేశారుఏ రంగంలో అడుగుపెట్టినా.. తనదైన ముద్ర వేశారు ప్రతి వ్యాపారంలో అగ్రగామిగా నిలిచారు. ఒక చిరుద్యోగిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన రామోజీ రావు.. వేల మందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదిగారు. ఎంతో మంది కుటుంబాల్లో వెలుగు నింపారు.తెలుగు భాషను కాపాడేందుకు ఆయన చేసి కృషి ఎంతో గొప్పది.జర్నలిజం, సాహిత్య రంగాల్లో ఆయన చేసిన కృషి గొప్పది. సమాజ సేవ చేసి ఎంతో మంది గుండెల్లో నిలిచిపోయారు.పేద విద్యార్థులకు పై చదువుల సహాయార్థం చెక్కులను పంపిణీ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు బండి రమేష్, పఠాన్ చెరువు కమ్మసంఘం అధ్యక్షులు తాళ్లూరి చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి కొల్లి వెంకటేశ్వర రావు, కోశాధికారి పాపారావు , మరియు విజేత సూపర్ మార్కెట్ ఎండి జగన్మోహన్ రావు , సుబ్బారావు, అడపా రామారావు, రాఘవేంద్రరావు, నరేంద్ర ప్రసాద్ , సూర్యనారాయణ,ప్రసాద్, మండవ వేణు, బాలకృష్ణ ,చంద్రశేఖర్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## కెనరా బ్యాంక్ సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

### కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా

తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 జన సముద్రం న్యూస్

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో కెనరా బ్యాంక్ నూతన భవనాన్ని ప్రారంభిస్తూ కెనరా బ్యాంకు సేవలను వినియోగదారులు సద్వినియోగం చేసుకొని అభివృద్ధిలోకి తేవాలని కెనరా బ్యాంక్ డివిజనల్ మేనేజర్ అభినవ్ గుప్తా వెల్లడించారు. సోమవారం మండల కేంద్రంలో ఈగ లక్ష్మయ్య నూతన గృహంలో కెనరా బ్యాంక్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకుకు కావాల్సిన నూతన వరులను మొత్తం నూతన హౌస్ లో పొందుపరిచిన లక్ష్మయ్య ను అభినందించారు. గడిచిన 20 సంవత్సరములు సేవలందించి 160 కోట్ల పైచిలుకు టర్నోవర్ బ్యాంకు సాధించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో నూతన ఏటీఎం, 200 మందికి పైచిలుకు బ్యాంకు వినియోగదారులకు లాకర్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. వినియోగదారులు పూర్తిగా ఆన్లైన్ సేవను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో...... కెనరా బ్యాంక్ మేనేజర్ రవి నాయక్, సిబ్బంది అశోక్ నవీన్ వెంకన్న వినియోగదారులు పాల్గొన్నారు

# రైతుల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే ..సాధ్యం

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్ మండలపార్టీ ఉపాధ్యక్షులు చింతకుంట్ల వెంకన్న (బి. ఎన్)



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 జన సముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుల ప్రయోజనాల దృష్ట్యా ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ ప్రకటించడం పట్ల సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ తల్లి బొమ్మ వద్ద కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కార్యకర్తలు రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ నాయకులు చింతకుంట్ల వెంకన్న మాదిగ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు ప్రతిపక్ష నాయకుల కుట్రలను చేధించి, ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేయడం గర్వించదగ్గ విషయమని అన్నారు .రానున్న రోజుల్లో ప్రతి పేద కుటుంబానికి రేషన్ కార్డు, నియోజకవర్గంలో సుమారు 3500 పైచిలుకు ఇందిరమ్మ ఇల్లు రానున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి సాయశక్తుల కృషి చేస్తున్న మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే మందుల సామేలు కు రుణమాఫీ చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఐకమత్యంతో పనిచేసి అధిక స్థానాలు కైవసం చేసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో.... కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ మల్లె పాక సుమన్, కటకం సూరయ్య, కటకం వెంకటేశ్వర్లు కటకం కిష్టయ్య రమేష్ యాదవ్, యాకయ్య, భాస్కర్ నాయక్, బొంకూర్ రంజిత్ ,బొంకురి నాగయ్య, వెంకన్న తదితరులు నాయకులు పాల్గొన్నారు





## ప్రజావాణి ఫిర్యాదులను ఏంటనే పరిష్కరించాలి

జనసముద్రం న్యూస్ జూన్ 24 వనపర్తి జిల్లా న్యూస్...ప్రజావాణి ఫిర్యాదులను పరిష్కరించటంలో అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఎప్పటికప్పుడు పరిష్కరించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు,వనపర్తి జిల్లా ఐ డి ఓ సి ప్రజావాణి హాల్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ఫిర్యాదులను స్వీకరించారు ఆయన ప్రసంగిస్తూ అధికారులు ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని తప్పకుండా హాజరు కావాలని వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి సమాచారాన్ని ఫిర్యాదు దారునికి పంపడమే కాకుండా నివేదికను తనకు పంపాలని ఆదేశించారు నేడే ప్రజావాణిలో మొత్తం ఫిర్యాదులు 97 వచ్చినవి వచ్చే వారం నుండి అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆఫీస్ అమలు వచ్చేవారం నుండి అన్ని ప్రభుత్వ కాలంలో ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలని ఆదేశించారు. అందుకు అవసరమైన లాగిన్ లు శిక్షణ కార్యక్రమం ఈ వారంలో పూర్తి కావాలని సూచించారు చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వార్, అదనపు( రెవిన్యూ ) అధికారులు హాజరు అయ్యారు.

## తెలంగాణ ప్రభుత్వం వెంటనే నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలి - బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 24 భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ భువనగిరి:-భారతీయ జనతా యువ మోర్చ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బిజెవైఎం భువనగిరి పట్టణ అధ్యక్షులు కనుకుంట్లా రమేష్ ఆధ్వర్యంలో నిరుద్యోగ సమస్యల పై పోరాటం చేస్తున్న బిజెవైఎం నాయకులపై జరిగిన దాడిని నిరసిస్తూ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్నానిక రైతు బజార్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మలు దగ్ధాం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెవైఎం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పట్నం కపిల్ గారు మాట్లాడుతూ గ్రూప్ వన్ ప్రిలిమ్స్ లో 1:100 ప్రకారం క్వాలిఫై చేయాలి.గ్రూప్ 2 గ్రూప్ 3 నోటిఫికేషన్లలో అదనంగా పోస్టులను పెంచాలి.25 వేల టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీని నిర్వహించాలి.జాబ్ క్యాలెండర్ ను వెంటనే విడుదల చేయాలి అన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ నిరుద్యోగ ఆ(త్మ )వేదన కొట్లాడి తెచ్చిన తెలంగాణ ఏమైంది? ఉమ్మడి ఏపీలో ఎలా ఉన్నాము? బంగారు తెలంగాణలో ఎలా ఉన్నాము? తెలంగాణ ఉద్యోగ పంపకాలలో ఎన్ని ఖాళీలు తెలంగాణకు వచ్చాయి? బంగారు తెలంగాణ వచ్చి 10 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు? ఉద్యమ సమయంలో అప్పటి వయసు 21నుండి 30 విద్యార్థులు ఇప్పుడు వారి పరిస్థితి ఎలా ఉంది? వివిధ యూనివర్ సిటీలలో ఇంకా ఆత్మ వేదనతో చదులులని ఎందరు విద్యార్థులు మిగిలి ఉన్నారు? ఎందరు ఆర్థిక, వయస్సు, బాధ్యతల దృష్ట్యా చదువులు వదిలి వెళ్లారు?సమయానికి పంట కోయకుంటే ఎలా ఉంటుంది సమయానికి నోటిఫికేషన్ రాకపోతే విద్యార్థి ఆత్మస్థితి ఎలా ఉంటుంది? రాష్ట్రం పేరు మారింది మా తలరాత మారిందా జిల్లా పేరు మారింది విద్యార్థి జీవితం మారిందా? రాష్ట్ర తలసరి ఆదాయం రెట్టింపు అయింది మా బ్రతుకులు ఆదాయం రెట్టింపు కాలేదు. కొత్త కొత్త విగ్రహాలు కార్యాలయాలు కట్టారు మా జీవితం మాత్రం కట్టబడలే? ఎంతమంది విద్యార్థులు చచ్చిన జీవచాను బ్రతుకుతున్నారా మీకు తెలుసా? విద్యార్థి జీవితంలో ముఖ్యమైన పది సంవత్సరాలు ఉద్యమంలో ఉద్యోగ ప్రిపరేషన్ అవుతూ ఇంకా కొనసాగుతూనే ఉంది ఈ బంగారు తెలంగాణలో? తెలంగాణలో మేధావులు లేరా ఉన్న నోరు మెదపట్లేదు?ఉద్యోగాల నోటిఫికేషన్ ఎన్నికల కోసమా పరిపాలన బాగుండాలని వేయాల? పేపర్ లీకేజీలది ఎవరిది బాధ్యత నష్టపోయిందెవరు మానసికంగా కుంగుబాటుకు లోనైంది ఎవరు? నిరుద్యోగుల సమస్య పరిష్కరించాలని బీజేవైఎం నిన్న టీజీపీఎస్సీ ముందు ధర్నా నిర్వహిస్తే పోలీసులను పెట్టి రేవంత్ ప్రభుత్వం విచక్షణాలహితంగా దాడులు చేయించింది.ఈ దాడిలో మా రాష్ట్ర నాయకులు నామని మహేష్, అరవింద్,అనిత రెడ్డి నాంపల్లిలో కేర్ హాస్పిటల్ అడ్మిట్ అయ్యారు అంతా కసి ఎందుకు పోలీసులకు ప్రభుత్వానికి అందుకే గ్రూప్ వన్ లో 1:100 ఇచ్చేవరకు గ్రూప్ 2 గ్రూప్ 3 లలో పోస్టులను పెంచే వరకు 25వేల ఉద్యోగాలతో మెగా డీఎస్సీ వేసే వరకు బీజేవైఎం నిరుద్యోగులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహిస్తామని మా హక్కులు సాధిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నర్ల నర్సింగ్ రావు,సుర్వి శ్రీనివాస్,బిజెవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బుర్గు మణికంఠ పట్టణ ప్రధాన కార్యదర్శులు కొలిచెలిమ మల్లికార్జున్,రత్నపురం ప్రవీణ్,కందరి శ్రీధర్,ఉపాధ్యాషులు రావుల సంతోష్,కొత్త మహేందర్,కడారి కృష్ణ,బోడ స్వామి,దిండిగాలా రాఘవేంద్ర కార్యదర్శి మరి శివ కుమార్,దాతరక్ రోహిత్,కోశాధికారి నరాల రమేష్,అధికార ప్రతినిధి ముచ్చల సాయి కిరణ్,బినబోయిన బాలరాజు యాదవ్, నాయకులు రాళ్లబండి కృష్ణ చారి,ఎదగాని సంతోష్,మట్ట వేణు,కట్కామోజు ఉషా కిరణ్,సాయి తదితరులు పాల్గొన్నారు



## ప్రజావాణి కార్యక్రమ కౌంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

జూన్ 24 (జనంసముద్రం న్యూస్ చింతపల్లి మండలం )సోమవారం చింతపల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి ప్రజావాణి కార్యక్రమ కౌంటర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల ప్రజలు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి అందేవిధంగా ఇటీవల ప్రజా పాలన కార్యక్రమంలో నిరుపేదలకు అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని నిజమైన లబ్ధిదారుడు నష్టపోకుండా ఉండే విధంగా ప్రజావాణి కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు అందుకోసం గ్యాస్ కనెక్షన్లు వృధాప్య పింఛన్ వికలాంగుల పెన్షన్ వితంతు పింఛన్ అక్షర జ్యోతి దీప పథకం ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ రేషన్ కార్డులు ఆధార్ కార్డులు తదితర విషయాలపై నిరుపేదలకు అందించే విధంగా సేకరించి ప్రజవాణి కార్యక్రమం ద్వారా పరిష్కరించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు ప్రతి సోమవారం మండల కేంద్రంలో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని పేర్కొన్నారు సమస్యలు ఉన్నటువంటి లబ్ధిదారులు ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు, అధికారులు స్వీకరించిన పత్రాలపై ప్రతివారం జిల్లా కలెక్టరేట్లో సమీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు, ప్రభుత్వం పకడ్బందీగా చేపడుతున్న ప్రజావాణి కార్యక్రమం పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అన్నారు ,ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, ఎంపీడీవో సుజాత, తాసిల్దార్ విజయకుమార్, జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి , ఆర్డీవో స్పెషల్ అధికారిని పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు



## జోరుగా హుషారుగా విత్తనాలు వేస్తున్న ఏజెన్సీ రైతన్నలు

జన సముద్రం న్యూస్ ప్రతినిధి మహబూబాబాద్ 24జూన్ 2024 సోమవారం గంగారం మండల కేంద్రం లో జూన్ లో తొలకరి ప్రారంభమై 2వర్షాలు విరివిగా కురవడం తో రైతన్నలు శంతోషాని కి అవదులు లేవు ఏజెన్సీ లో దుక్కులు దున్నిపెటుకున్న రైతన్నలు అందరూ ఎజెన్సీ లో ఒకే పంట అది కూడా వర్షాధార ఆధారిత పంట అయిన మొక్క జొన్న పంటను రైతులు అధిక మొత్తం లో పండిస్తారు వరి నీ తక్కువ మొత్తం లో పండిస్తారు ఈ నెల లో పడిన వర్షాలకు మొక్క జొన్న పంట వేసుకోవడానికి అనువైనదిగా ఉండడంతో రైతన్నలు జోరుగా మొక్క జొన్నలు విత్తు కుంటున్నారు మిగతా రైతన్నలు కూడా శరవేగంగా దుక్కులు చేసుకొని మొక్క జొన్నలు వేసుకొవడానికి పోటితత్వతో తమ వ్యవసాయ పనులు చేసుకుంటున్నారు ఏ రైతు కు మందలించిన శంతోషాం తో ఉన్నట్లు తెలుపుతున్నారు త్వరగా మొక్క జొన్న పంట ను వేసుకుంటే వేణు వెంటనే వరి సాగుకు సంబంధించిన వరి నారు పోసుకోవడం వంటి పనులు చేసుకోవచ్చని తమ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు



## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన గల్ఫ్ కార్మికుడికి ఆర్థిక సహాయం.

జన్నారం జన సముద్రం న్యూస్మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని మురిమడుగు గ్రామానికి చెందిన గల్ఫ్ కార్మికుడు గద్దెల రాజన్న కుటుంబానికి ఆర్థిక సహాయంగా పది వేల రూపాయలను అందించని గల్ఫ్ సంక్షేమ సమితి నాయకులు తెలియజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండు వారాల క్రితం గడ్డల రాజన్నకు రోడ్డు ప్రమాదం జరిగిందని ఆసుపత్రి లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతూ వారం రోజుల క్రితం తుది శ్వాస విడిచారని అతను మన మధ్య లేకపోవడం చాలా బాధాకర విషయం అతని కుటుంబానికి మన మురిమడుగు గల్ఫ్ అసోసియేషన్ తరఫున మన ఉపాధ్యక్షుడు పూడూరి సతీష్ ఆధ్వర్యంలో సోమవారం రోజున గల్ఫ్ అసోసియేషన్ నుండి 10,000 వేల రూపాయలు ఆర్థిక సహాయంగా మృతుడి కుటుంబానికి అందజేయడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సిరికొండ వెంకటేష్ కోశాధికారి ఆకుల లాలయ్య, సిరికొండ లచ్చన్న, తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య ఉపకేంద్రం శంకుస్థాపన చేసిన జెడ్పీ చైర్మన్ సందీప్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.24,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ భువనగిరి మండలం వీరవల్లి గ్రామంలో జిల్లా పరిషత్తు 15 వ ఆర్థిక సంఘం నిధుల (20 లక్షల ఖర్చు) నుండి జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డిచే ఆరోగ్య ఉప కేంద్రం శంకుస్థాపన జరిగినది.ఈ కార్యక్రమంలో స్థానిక జెడ్పిటిసి బీరు మల్లయ్య,ఎంపిపి నరాల నిర్మల వెంకట్ స్వామి,ఎంపిటిసి కంచి లలిత మల్లయ్య,స్థానిక ప్రజాప్రతినిధులు,అధికారులు,వైద్య సిబ్బంది మరియు తదితరులు పాల్గొన్నారు

## ఆరు గ్యారెంటీలను అమలు చేయలేని ప్రభుత్వం

## బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



తుంగతుర్తి ప్రతినిధి జూన్ 24 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలు జాప్యం వల్ల దాని ఉద్దేశించి మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ...రైతు రుణ మాఫీ చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభు త్వం.. రుణ మాఫీ ఎవరికీ వర్తిస్తుందో.. అర్హులేవరో చెప్పకుండా ముఖ్యమంత్రి.. మంత్రులు దాటవేస్తున్నారు.. అలాగే వాణాకాలం సిజన్ ప్రారంభం అయి రైతులు పెట్టుబడి కోసం వడ్డీవ్యాపారుల చుట్టు తిరుగుతున్న ప్పటికీ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా ఇవ్వకుండా ఎప్పుడు ఇస్తారో చెప్పకుండా.. కాలయాపన కోసం క్యాబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసినట్టు ప్రకటించి రైతులను మభ్య పెడుతుంది.. క్యాబినెట్ సబ్ కమిటీతో సంభందం లేకుండా కనీసం రైతు బంధు నైనా వెంటనే రైతులకు అందించి రైతులను వడ్డీ వ్యాపారుల నుండి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అలాగే గ్యాస్ సబ్సిడీ లబ్ధిదారులబ్యాంకు ఖాతాలల్లో జమ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలి..పెంచిన ఆసరా పెన్షన్ లు.. మహిళలకు 2500..విద్యార్థులకు..యువత. కు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ప్రభుత్వం పాలన సాగించాలని కోరారు




## భూకబ్జాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యే అనుచరులు

జనసముద్రం ప్రతినిధి, జూన్ 24, భూకబ్జాలకు చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ అనుచరులు పాల్పడుతున్నారని జాతీయ వినియోగదారుల మానవ హక్కుల పరిరక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సహేర బాను అన్నారు. సోమవారం రోజున ప్రెస్ క్లబ్ ఐబీ తాండూర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ గడ్డం బ్రదర్స్ వారి కుటుంబం గురించి అందరికీ తెలుసునని వీరు ఇలాంటి భూ ఆక్రమణలను ప్రోత్సహించరని భూమాఫియాను సైతం సహించరని అన్నారు. ఇలాంటి నాయకుల పేర్లు చెప్పుకొని బండి సదానందం యాదవ్ మరియు జక్కుల రాజన్న లు గతంలో బి ఆర్ ఎస్ మనుషులని ఇప్పుడు వివేక్ అనుచరులమని చెప్పుకుంటూ తాండూర్ గ్రామానికి చెందిన ఎండి రషీద్ మరియు వారి కుమారులను బెదిరించి అంకె పెల్లి శివారులోని సర్వే నెంబర్లు 81, 82,83,84,85 లకు చెందిన 13 ఎకరాలలోకి చొరబడుతున్నారని కౌలుదారులను బెదిరించి ఇట్టి భూమిలో కొంత భాగం పత్తి విత్తనాలు పెట్టడం జరిగిందని తెలిపారు. ఈ విషయమై తాండూర్ పోలీసులకు, తాండూర్ రెవెన్యూ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశామన్నారు. మొత్తం 40 ఎకరాలలో 16 ఎకరాలు సోలార్ పవర్ ప్లాంట్ కు పోయిందని, ఎనిమిది ఎకరాలు లాల్ బి కి పట్టా చేశామన్నారు. మిగతా 16 ఎకరాలలో 13 మాత్రమే మాకు మిగిలిందని ఈ 13 ని కూడా ఫేక్ పట్టా బుక్కులతో కబ్జాకు వస్తున్నారని మా వద్ద సర్వేయర్ మ్యాప్ తో సహా ఉన్నాయని మీ వద్ద ఎలాంటి ఆధారాలు ఉన్నాయో చూపించాలని సహేర బాను అన్నారు.



## చోల్లేటి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు బ్యాగులు పెన్సిల్ అందజేయుట

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్. :24 దేవరకొండ మండలం కట్టకొమ్ము తండా గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి ప్రాథమిక పాఠశాలలో ఉన్నటువంటి ఎస్సీ ఎస్టీ బీసీ పేద విద్యార్థులకు చోల్లేటి ట్రస్ట్ సౌజన్యం సహకారంతో చోల్లేటి భాస్కరాచారి పేద విద్యార్థులకు స్కూల్ ఆవరణలో స్కూల్ బ్యాగులను, పెన్సిళ్లు, పెన్నులను అందించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి సామాజికవేత్త డాక్టర్ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ శివయ్య, జాతీయ అవార్డు గ్రహీతలు చోల్లేటి భాస్కరాచారి, రాసమల్ల నాగయ్య ముదిరాజ్, కూరెళ్ళ కృష్ణచారి, పాఠశాల ఉపాధ్యాయులు పాండురంగారెడ్డి, కాంతయ్య వారు విద్యార్థులకు పెన్సిల్ పెన్నులు బ్యాగులను అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... విద్య అనేది మనిషికి జ్ఞానాన్ని సామాజిక అభివృద్ధిని అందిస్తుందని విద్యతోటే ప్రపంచాన్ని జయించొచ్చని నేటి బాలలే రేపటి పౌరులు అని మీరందరూ మంచిగా చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తెచ్చి భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడాలని కోరారు. వీరి వెంట తిరుమల రావు, చోల్లేటి మణికంఠ ఉన్నారు.

## 24 గంటలు లోపే దొంగ ను చాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ పోలీసులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 24 తేది. 22.06.2024 రోజు రాత్రి మహబూబాబాద్ పట్టణం లోని రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న రున్వాల్ బన్సీలాల్ అనునతను తనకు ఉన్నటువంటి శ్రీ అయ్యప్ప గోల్డ్ షాపు నందు గుర్తు తెలియని దొంగలు షాపు పై కప్పు అయిన బెంగుళూరు పెంకును పగులగొట్టి షాపులో ఉన్న వెండి వస్తువులను దొంగిలించుకుపోయినారని గత రాత్రి మహబూబాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ లో నిన్న దరఖాస్తు ఇవ్వగా, దానిపై మహబూబాబాద్ టౌన్ ఇన్స్పెక్టర్ పెండ్యాల దేవేందర్ కేసు నమోదు చేసి, క్రైమ్ పార్టీ సిబ్బంది మరియ నమ్మదగిన సమాచారం మేరకు మహబూబాబాద్ పట్టణంలో ఉన్నటువంటి పాత నేరస్థులపై నిఘా పెట్టగా, ఇట్టి నేరాన్ని పాత నేరస్తుడైన చత్రి విజయ్ కుమార్ చేసినాడు అని అతను రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతంలో ఉన్నాడని నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ పి ఎఫ్ జి ఆర్ పి వారి సహకారంతో ఈ రోజు ఉదయం పాత నేరస్తుడుఅయిన చత్రి విజయ్ కుమార్ తండ్రి పేరు హనుమాన్ బహదూర్ (లేట్), వయస్సు: 29 సం.లు, కులం: గుర్క వృత్తి:కూలి, నివాసం: బుక్క బజార్ మహబూబాబాద్ అనునతను చేతిలో వెండి వస్తువుల ప్లాస్టిక్ సంచితో రైల్వే స్టేషన్ కు అనుమానస్పదంగా ప్లాస్టిక్ సంచితో పోతుండగా, అతనిని పట్టుకోవడం జరిగింది. అతని వద్ద ఉన్న వెండి వస్తువులను శ్రీ అయ్యప్ప గోల్డ్ షాపు లో నుండి దొంగిలించి, వాటిని వరంగల్ లో అమ్ముటకు తీసుకుపోతుండగా పోలీస్ వారు పట్టుకోవడం జరిగింది. అతని వద్ద నుండి స్వాధీనం చేసుకున్న వెండివస్తువుల వివరములు:1) వెండి చిన్న, పెద్ద గిన్నెలు-332) వెండి దీపపు కుందులు చిన్నవి, పెద్దవి-103) వెండి గ్లాసులు చిన్నవి, పెద్దవి-154) చిన్న చెందాలు-35) వెండి ప్లేట్ లు-36) కుంకుమ వేసుకునే నాలుగు గిన్నెల సెట్ -27) పాత వెండి చిన్న చిన్న



వస్తువులు (కచ్చ)మొత్తం వెండి వస్తువుల బరువు 1.906 కేజీలు, వాటి విలువ 1,70,000/- సదరు వ్యక్తి గతంలో కూడా మహబూబాబాద్, డోర్నకల్ ప్రాంతాలలో పలు దొంగతనాలు చేసి జైలు కు వెళ్ళడం జరిగింది. మహబూబాబాద్ టౌన్ కేసులలో నేరం రుజువు కాబడి శిక్ష అనుభవించడం కూడా జరిగింది.సదరు నిందితున్ని దాకచక్యంగా పట్టుకున్న మహబూబాబాద్ టౌన్ సిఐ శ్రీ పెండ్యాల దేవేందర్, ఎస్సై బి. విజయ్ కుమార్ వారి సిబ్బందిని మరియు మహబూబాబాద్ ఆర్ పి ఎఫ్ సీఐ మరియు జి ఆర్ పి పోలీస్ వారిని మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్ అభినందించనైనది.

# వైసీపీ నేతల గుండెల్లో రైళ్లు

### సీఐడీ. విచారణతో బిగిస్తున్న ఉచ్చు

### వందల కోట్లను దిగమింగిన వైసీపీ నేతలు

### అన్ని తానై వ్యవహరించిన వైసీపీ చోటా నేత...



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 24 జనసముద్రం న్యూస్ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా:నెల్లూరు జిల్లాలోని నిబంధనలకు విరుద్ధంగా వందల కోట్ల రూపాయల క్వార్జ్ ను కొల్లగొట్టిన వైసీపీ నేతల... గుండెల్లో నేడు రైళ్లు పరిగెత్తుతున్నాయి. సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించి అధికారంలోకి రావడంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అక్రమార్కులు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. గూడూరు, సైదాపురం, పొదలకూరు, రాపూరు తో పాటు పలు మండలాల్లో పెద్ద ఎత్తున నిబంధనలకు విరుద్ధంగా అప్పటి అధికార పార్టీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు క్వార్జిని కొల్లగట్టి వందల కోట్లను అర్జించారు. దీనిపై ప్రస్తుతం సిఐడి ఎంక్వైరీ కి రంగం సిద్ధం కావడంతో ప్రస్తుతం వైసీపీ నేతలు బెంబేలెత్తుతున్నారు. తిరిగి వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని తమ అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశం లేదని వారు మొదట భావించారు. కాని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చి తలకిందులైంది.సిఐడి విచారణతో వైసిపి నేతల చుట్టూ ఉచ్చు బిగియనుంది గత ఐదు సంవత్సరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయంలో అధికార పార్టీ చోటా నేతగా క్వార్జ్ ను యదేచ్ఛగా దోచుకున్నారు. సిఐడి విచారణతో తమ అవినీతి బయటపడితే మొత్తం ఇప్పటివరకు దిగమింగిన కోట్ల రూపాయలను పెనాల్టీ రూపంలో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. నెల్లూరు నగరానికి చెందిన ఓ చోటా నేతకు క్వార్జ్ అక్రమ రవాణాకు సంబంధించి ఉచ్చు దాదాపుగా బిగిసుకోనుంది. సిఐడి విచారణ పూర్తయితే ఈ కుంభకోణంలో ఎంతమంది వైసీపీ నేతలు ఉన్నారు... ఎన్ని వందల కోట్లకు క్వార్జ్ తరలిపోయిందన్న వివరాలు బయటకు రానున్నాయి. నెల్లూరులో సిఐడి విచారణ సంచలనంగా మారనుంది.



## కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలిబీ కాపుదాసి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్. జూన్.24.ఈ రోజు ఏలూరు కలక్టర్ కార్యాలయంలో జరిగిన "ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమం నందు ఏలూరు నగరంలో అంబేద్కర్ విగ్రహాలకు నాసిరకం పెయింట్ వేసి అందవిహీనంగా తయారు చేసిన కాంట్రాక్టర్ పై చర్యల నిమిత్తం ఫిర్యాదు చెయ్యటం జరిగింది.అంబేద్కర్ జయంతిని పురస్కరించి ఏలూరు మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కాంట్రాక్ట్ ద్వారా పలు వీధులలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పెయింట్ వేసే పనిని అప్పగించగా కాంట్రాక్ట్ పొందిన వ్యక్తి నాసిరకం పెయింట్ వెయ్యగా వేసిన 3 రోజులకే అంబేద్కర్ గారి విగ్రహాలు అందవీహీనంగా తయారయ్యి నల్లగా మరిపోయ్యాయి.కాబట్టి వెంటనే అధికారులు కాంట్రాక్టర్ ద్వారా నల్లగా మారిన అంబేద్కర్ గారి విగ్రహాలకి పూర్వ వైభంవం తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని దళిత ప్రజా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కాపుదాసి రవికుమార్ గారు ముక్కంటి గారికి ఫిర్యాదు అందించటం జరిగింది.దీనిపై స్పందించిన అధికారులు కార్పొరేషన్ వారిని సదరు విషయమై వెంటనే స్పందించాలని తెలియచేశారు.ఫిర్యాదు చేసిన వారిలో దళిత ప్రజా సమితి ఏలూరు పార్లమెంట్ ఇంచార్జ్ కాగిత డేవిడ్ రత్నం ఉన్నారు.



## ముటుకూరులో ప్రారంభమైన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖ

జనసముద్రంన్యూస్, జూన్ 24, పల్నాడు జిల్లా, దుర్గి మండలం.

మండలంలోని ముటుకూరు గ్రామంలో 24.6.2024 అనగా సోమవారం వేద మంత్రోచ్చారణల మధ్య చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు శాఖ ప్రారంభించడమైనది. ఇప్పటి వరకు దుర్గి లో కొనసాగిన ఈ చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు ఇక సోమవారం నుండి ముటుకూరు కేంద్రం గా తన కార్యకలాపాలు నిర్వహిస్తుందని బ్యాంకు సిబ్బంది తెలిపారు. ముందుగా బ్యాంక్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ బాలకృష్ణ , పలువురు ముటుకూరు గ్రామ పెద్దలు , మహిళలు పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బ్యాంకు సిబ్బంది తెలిపారు.



## ఏరువ బాలశౌరి రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపిన యాగంటి

జనసముద్రంన్యూస్, జూన్ 24, పల్నాడు జిల్లా, మాచర్ల, దాచేపల్లి .దాచేపల్లి పట్టణంలోని ఫాతిమా బీఈడీ కళాశాల కరస్పాండెంట్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన గౌరవనీయులు ఫాదర్ ఏరువ బాలశౌరి రెడ్డి ని మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లిఖార్జునరావు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నాయకులు, పాల్గొన్నారు .



## జూలై లో జరుగవలసిన గ్రామసభలను షెడ్యూలు ప్రకారం జరిపించాలి

జన సముద్రం న్యూస్,24జూన్, అనంతపురం.అనంతపురం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో జులై నెలలో జరపవలసిన గ్రామసభలను షెడ్యూల్ ప్రకారంగా జరిపించాలని ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ గారు డిమాండ్ చేశారు.స్థానిక ఏ. నారాయణపురం పంచాయతీ కార్యాలయంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు గారికి గ్రామ సభలపై వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కే అల్తాఫ్ గారు మాట్లాడుతూ తమ పంచాయితి పరిధిలో గ్రామ సభల నిర్వాహణ లోగడ అనేక అసౌకర్యాల మధ్య అసంతృప్తిగా ముగిశాయి. ప్రజలందరూ పాల్గొనకుండానే పాల్గొన్నట్లు రాసుకున్నారు. ఒకే తేదీన ఒకే సమయంలో ఒకటి కంటే ఎక్కువ గ్రామాలలో గ్రామసభలు పెట్టడం, అన్ని శాఖల అధికారులు గ్రామ సభలకు హజరు కాకపోవడము, గ్రామ సభలో జీ.వో.నెం. 791 ప్రకారము అజెండా లేకపోవడము జరిగుతున్నది. ప్రస్తుతం అలా కాకుండా గ్రామసభల నియమాలను జీ.వో. ప్రకారం తప్పనిసరిగా పాటించాలని, ప్రజలకు పారదర్శకంగా, జవాబుదారీతనంగా వ్యవహరించాలని, ముందుగా దండోర / మైక్ అనౌన్స్మెంట్ ఇంకా ఇతర ప్రచార సాధనాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలి. సభలకు హాజరయ్యే ప్రజలకు త్రాగునీరు, కూర్చునే సౌకర్యం ఏర్పాటుచేసి అధిక సంఖ్యలో పంచాయితీ పరిధిలోని ఓటర్లు, మహిళలు, వెనుకబడిన తరగతుల వారు ఎక్కువ మంది హాజరు అయ్యేటట్లు మరియు అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చూడాలని గ్రామ సభల నిర్వాహణ ప్రణాళిక షెడ్యూలు వారం ముందుగానే నోటీసు బోర్డుల ద్వారా తెలియజేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక సంస్థ జిల్లా కమిటి ద్వారా మిమ్మల్ని కోరుచున్నామనీ వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం సాంబశివుడు కోశాధికారి టివి రెడ్డి ,ఎం. సుబ్బరాయుడు ,ఫణికుమార్, బాలకృష్ణ ,బాబా తదితరులు పాల్గొన్నారు.

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
మంగళవారం 25,జూన్,2024

## పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో పలు చూశాను. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి




జనసముద్రం ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 24
ఏలూరు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయము లో ఈ రోజు అనగా 24.06.2024 వ తేది నాడు జిల్లా ఎస్పీ శ్రీమతి డి.మేరీ ప్రశాంతి ఐపీఎస్ సార్వత్రిక ఎన్నికలు ఆంక్షలు తరువాత పబ్లిక్ గ్రీవిన్సు కార్యక్రమమును నిర్వహించారు
ఈ పబ్లిక్ గ్రీవిన్సు కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి ఫిర్యాదిదారులు వచ్చి జిల్లా ఎస్పీ పిర్యాదులను ఎక్కవగా వర కట్నం వేదింపులు, సరిహద్దుల విషయములో గొడవలు, సివిల్ వివాదలపై పిర్యాదులు ఇచ్చినట్లు,
పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమానికి వచ్చిన సుమారు 50 ఫిర్యాదులన్నింటి పై సత్వరమే చట్ట ప్రకారం ఫిర్యాదుదారుల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్ లో మాటలాడి ఆదేశాలు ఇచ్చిన జిల్లా ఎస్పీ
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ పబ్లిక్ గ్రీవిన్సు లో. మాట్లాడుతూ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి మాయ మాటలు చెప్పే వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని ఉద్యోగాలకు కొరకు యువత వారి యొక్క తల్లిదండ్రులు గవర్నమెంట్ వారి యొక్క నోటిఫికేషన్ చూసిన తర్వాతే దాంట్లో ప్రావీణ్యత సంపాదిస్తేనే ఉద్యోగాలు వస్తాయని డబ్బులు పెట్టుకునేటటువంటిది ఉద్యోగం కాదని అది ఎప్పటికైనా మోసం అని గ్రహించాలని ఈ పత్రికా ప్రకటన ద్వారా జిల్లా ఎస్పీ తెలియ చేసినారు

## డాక్టర్ కందుల ఆధ్వర్యంలో వీధి వర్తకులకు గొడుగులు పంపిణీ




జనసముద్రం న్యూస్, ఆల్లి పురం,విశాఖపట్నం,జూన్24, విశాఖ దక్షిణ నియోజకవర్గం లో నియోజకవర్గ జనసేన నాయకులు, 32 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు సోమవారం వీధి వర్తకులకు, చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ఎండలో మగ్గిపోతున్న వ్యాపారుల బాధలు చూసి చలించి వారికి సహాయం చేయాలనే దృక్పథంతో వీధి వర్తకులకు అలాగే చిరు వ్యాపారులకు గొడుగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు.
రైల్వే స్టేషన్ , చలువతోట , ప్రాంతానికి చెందిన వారికి పంపిణీ చేసినట్లు తెలిపారు.
మండుతున్నఎండలుజనాలనుఇబ్బందులుపెడుతున్నాయని చెప్పారు. ఈ గొడుగులు కారణంగా వ్యాపారులకు కాస్త ఉపశమనం కలుగుతుందని పేర్కొన్నారు.
ఎటువంటి రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్ధంతో తాను ఈ సేవలు చేస్తున్నట్టు వెల్లడించారు.
భవిష్యత్తులో కూడా తన సేవలు కొనసాగుతాయని చెప్పారు.ఈ కార్యక్రమంలో నారాయణ రెడ్డి , అదిబాబు, కిషోర్ ,అప్పలరాజు ,దాన,సరిత , లక్ష్మి , వర , కుమారి తదితరులు పాల్గొన్నారు.డుగులు పంపిణీ

## అక్రమార్కులకు సహకరించిన అధికారులు సమాధానం చెప్పాలి:
## సంగా తేజస్విని తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి



జనసముద్రం న్యూస్,24 జూన్,అనంతపురం.
అనంతపురం నియోజకవర్గంలో గత వైసిపి ప్రభుత్వంలో ప్రభుత్వ స్థలాలలో ఎటువంటి అనుమతులు లేకుండా, అక్రమంగా కారు చౌకగా ఎకరానికి 1000 రూపాయలు చొప్పున 33 ఏళ్ల రాయించుకుని వందలకోట్లు రూపాయలు ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసి అధికార దర్పంతో తన సొంత వైసిపి కార్యాలయాల కోసం అధునాతన ప్యాలెస్లు నిర్మించుకుంటున్న వైయస్ జగన్మోహన్ రెడ్డి చర్యలను తప్పుబడుతూ,
అనంతపురంలో నిర్మాణ దశలో ఉన్న వైసిపి కార్యాలయం ఎదుట రాష్ట్ర ప్రజలకు తెలియజేసే విధంగా జగన్మోహన్ రెడ్డి చేసిన అవినీతిని బయటి పెట్టి, జగన్ రెడ్డి ప్రభుత్వానికి అంటకాగిన అధికారుల పై చర్యలు తీసుకోవాలని మరియు ఇలాంటి అక్రమ కట్టడాలను రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించి వాటిని చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు గా తిరిగి ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని విజ్ఞప్తి చేస్తూ ఆంధ్రప్రదేశ్ తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని తెలుగు మహిళలతో కలిసి అనంతపురం వైసిపి కార్యాలయంలోనే అవినీతి అక్రమార్కుడు వైయస్ జగన్ రెడ్డి ఫోటోకి చెప్పుల దండతో సన్మానించి సంబంధిత అధికారులు పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది..

## చదలవాడ అరవింద్ బాబు కు వినతి పత్రం అందజేసిన
## సీపిఐ పార్టీ నాయకులు, కార్యకర్తలు



జనసముద్రంన్యూస్,
జూన్ 24, పల్నాడు జిల్లా, నర్సరావుపేట.
నాగార్జునసాగర్ కుడి కాలువ పరిధిలో పల్నాడు, గుంటూరు, ప్రకాశం, బాపట్ల జిల్లాల పరిధిలో 126కి.మీ. లో పొడవు కల్గి సుమారు 14వేల కి.మీ.ల పొడవు గల బ్రాంచ్, మేజర్, మైనర్ కాలువల్లో సుమారు 12లక్షల ఎకరాలకు నీటి సరఫరా జరుగుతుంది. ఈ నీటి సరఫరా త్రాగునీటి చెరువులలో,పశువుల కుంటలు, విద్యుత్ సరఫరా కలిగియున్నది. కుడి కాలువ పరిధిలో ప్రధాన కాలువ, మేజర్, మైనర్, బ్రాంచ్ కాలువలు షీల్డ్ పేరుకుపోయి పూడిపోయి ఉన్నవి. అంతేకాకుండా నాచు,తూటుకాడ,రబ్బరుచెట్లు కాలువల్లో నిండిపోయి అల్లుకుపోయి ఉన్నవి. గత 5సం.లుగా కాలువల్లో రిపేర్ చేయకపోవడం వలన కాలువ కట్టడాల వద్ద వర్షాల వల్ల కోతకుగురైనవి.అంతేకాకుండా కంపచెట్లు పెరిగిపోవడం కూడా జరిగింది. వీటన్నింటి వల్ల సాగునీటి కి ఆటంకం కలుగును. ఇటువంటి పరిస్థితుల్లో రైతుల పొలాలకు నీరు అందే పరిస్థితి ఉండదు. కావున ప్రభుత్వం వారు వెంటనే చొరవ తీసుకొని రిపేర్లు మరియు పూడికలు,నాచు, తూటుకాడ, రబ్బరు చెట్లు తక్షణం తొలగించి కాలువలను శుభ్రం చేయాలని సీపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద్ బాబు కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపిఐ పార్టీ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు , పట్టణ కార్యదర్శి వైదన వెంకట్, షేక్ చిన జాన్ సైదా , చింతల పున్నయ్య మరియు పలువురు టీడీపీ, సీపిఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శిక్షణ ముగించుకున్న ఎన్సిస విద్యార్థులకు ధ్రువపత్రాలు పంపిణీ

జనసముద్రం జూన్ 23,
అన్నమయ్య జిల్లా చిట్వేల్ మండలం
పరిషత్ ఉన్నత పాఠశాల 30వ ఆంధ్ర బెటాలియన్ ఈనెల 11వ తేదీ నుండి 20వ వరకు జరిగిన ఎన్సిసి కంబైండ్ వార్షిక శిక్షణా శిబిరం చిత్తూరులో పది రోజులపాటు శిక్షణలో పాల్గొని శిక్షణను పూర్తి చేసుకున్నట్లు ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు ఏబీఎన్ ప్రసాద్ , ఎన్సిసి ట్రూప్ కమాండర్ పసుపుల రాజశేఖర్ తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పది రోజుల శిక్షణలో నెల్లూరు తిరుపతి చిత్తూరు కడప అన్నమయ్య జిల్లాల విద్యార్థులతో కలిసి, వెపన్ ట్రైనింగ్, డ్రిల్ , ఫైరింగ్, మ్యాప్ రీడింగ్, వ్యక్తిత్వ వికాసం, గుడార నిర్మాణం మొదలగు వాటిపై విద్యార్థులు శిక్షణను పొందారని, విద్యార్థులు నాగసాత్విక, సాహితీ, రక్షిత , సాదక్, హరికుమార్, నాగ శివ లకు శిక్షణ ధ్రువ పత్రాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు చంద్రయ్య , దుర్గ రాజు మొదలగువారు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గత వైసిపి పాలన పాపం – దెందులూరు ప్రజలకు మహా శాపం”



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా. టౌన్ రిపోర్టర్ జూన్ 24.
ఇకపై దెందులూరు నేషనల్ హైవేపై మరణాలను అరికట్టేందుకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రత్యేక కార్యాచరణ
దెందులూరు నియోజకవర్గ పరిధిలోని జాతీయ రహదారిపై సరైన రీతిలో సర్వీస్ రోడ్లు నిర్మాణం చేపట్టకపోవడంతో గత 5 ఏళ్లలో ఎన్నో ప్రాణాలు ప్రమాధాల్లో బలయిన ఘటనలు – వారి కుటుంబాలు రోడ్డున పడిన ఉదంతాలు ఉన్నాయి
కోమిరెపల్లి, సీతంపేట వంటి అనేక ప్రాంతాల్లో వైసిపి పాలకుల నిర్లఖ్యం వల్ల రోడ్డు ప్రమాధంకి గురై తమ కుటుంబ సభ్యులు మరణిస్తే, ఆ బాధను తట్టుకోలేక , వైసిపి పాలకుల నిర్లక్ష్యం పై ఆవేదనతో ధర్నా చేసిన అమాయక జనం పై సైతం కేసులు కట్టి వేధించింది వైసిపి ప్రభుత్వం
అయితే 3వసారి దెందులూరు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిచి ఇటీవల ప్రమాణ స్వీకారం చేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భాద్యతలు చేపట్టిన వెంటనే ఈ హైవే మరణాల ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించారు
సోమవారం ఉదయం నియోజకవర్గ పరిధిలోని కలపర్రు టోల్ గేట్ నుంచి గుండుగోలను కూడలి వరకు జాతీయ రహదారిపై ఏలూరు ఆర్డీవో ఖాజా వలి, పెదవేగి ఎమ్మార్వో సూర్య ప్రభ, R&B సూపరింటెండింగ్ ఇంజినీర్, NHAI అధికారులు, సహా పలువురు ఇంజినీరింగ్ అధికారులతో కలిసి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పర్యటించారు
ఏ ఏ ప్రాంతాల్లో అండర్ పాస్ నిర్మాణాలు , సర్వీస్ రోడ్లు వంటివి, లేకపోవడంతో ఎంత మంది ప్రమాదాలకు గురై చనిపోయారో, ఆ కుటుంబ సభ్యుల మరణంతో ఎన్ని కుటుంబాలు రోడ్డున పడ్డాయో అధికారులకు వివరించారు
అనంతరం,ఏలూరులోనిజిల్లాకలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ లావణ్య వేణికి హైవే ప్రమాదాల నివారణకు సత్వరమే చర్యలు చేపట్టాలని కోరారు.
ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి అవసరమైన అన్ని చర్యలు చేపడతామని జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి తెలిపారు
అనంతరం మీడియాతో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ “ గత వైసిపి నాయకుల పాలనలో వాళ్ల భాధ్యత రాహిత్యం వల్ల జాతీయ రహదారిపై అవసరం అయిన విధంగా బ్రిడ్జీల నిర్మాణం జరగక పోవడం, సర్వీస్ రోడ్లు లేకపోవడంతో ఎంతో మంది ప్రమాదాలకు గురై మరణించారని, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఆ పాపం ఈ వైసిపి నాయకుల నిర్యక్ష్యానికి నిదర్శనం అని అన్నారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నేషనల్ హైవే అధికారులు, %=ఒదీ%, రెవెన్యూ సహా పలు శాఖలతో సమీక్ష సమావేశం నిర్వహించి, హైవే పై ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందించి , కలెక్టర్ నివేదికను డిల్లి లోని కేంద్ర ప్రభుత్వం, హైవే అథారిటీస్ కి పంపి, సర్వీస్ రోడ్లు, అండర్ పాస్ వంటి నిర్మాణాలకు కావాల్సిన అనుమతులు నిధులు వెంటనే విడుదల అయ్యేలా స్థానిక ఎమ్మెల్యేగా తన ప్రజల కోసం తాను కృషి చేస్తున్నట్లు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు

## రామసింగవరంలో పూర్వపు విద్యార్థుల ఆత్మీయ కలయిక
## సందడి చేసిన కూచంపూడి జిల్లా పరిషత్ హై స్కూల్ 95-96 బ్యాచ్



జనసంద్రం న్యూస్
ఏలూరు జిల్లా. టౌన్ రిపోర్టర్ జూన్ 24
పెదవేగి మండలం రామసింగవరం గ్రామం కొండలమ్మ గుడి ప్రాంగణంలో. కూచంపూడి జిల్లా ప్రజా పరిషత్ హై స్కూల్లో 1995– 1996 పదవ తరగతి బ్యాచ్ ఆదివారం ఆత్మీయ ఆనందోత్సవ వేడుకలు జరుపుకున్నారు. సుమారు 30 సంవత్సరాల సుదీర్ఘ ప్రయాణంలో నాటి చిలిపి తనపు చేష్టలుతో చట్టపట్టలేసుకుని చెట్ల వెంబడి, పుట్ల వెంబడి సాగిన చదువులో ప్రయాణం ఎంతో మరుపురాని మాధుర్యం అన్నారు. పట్టుదలతో ఒకరిపైనొకరు చదువుపై ఇష్టంతో పదవ తరగతి ఉత్తీర్ణతవ్వాలన్న పట్టుదలతో చదువును కొనసాగించామని అదే కాంక్షతో అందరం అన్యోన్యంగా ఆప్యాయంగా పలకరించుకుంటూ నాటి రోజులు పాఠశాల ప్రాంగణంలో గడిచాయన్నరు. నేడు వివాహాల అనంతరం ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా ఎవరి సంసారాలను వారు కొనసాగించుకుంటూ పిల్లాపాపలతో అందరం కలిసి ఆత్మీయ కలయిక. పలకరింపు కార్యక్రమం ఎంతో ఆనందంగా ఉత్సాహంగా మా పాత స్నేహితుల మధ్య గడిచాయన్నారు. కార్యక్రమంలో మా స్నేహితులందరం పాత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఎవరు ఎక్కడ స్థిరపడ్డారు. ఏ ఏ వృత్తిలో కొనసాగుతున్నారో ఒకరికి ఒకరం జ్ఞాపకాలను పంచుకున్నమన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో వేయ్యా ప్రాసలకోర్చి అందరిని ఒక తాటిపై తీసుకురావడానికి శ్రమించిన స్నేహితులందరికీ ఒకరి నోకరు కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు.


## రైతాంగ సమస్యలు పరిష్కరించండి

**- ధాన్యం బకాయిలు చెల్లించాలి.. పంట రుణాలు ఇవ్వాలి..**
**- భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలి..**
**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం వినతి.**



జనసముద్రంలో న్యూస్
ఏలూరుజిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 24
జిల్లాలోని రైతాంగ సమస్యలు పరిష్కరించి అన్నదాతలను ఆదుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కమిటీ తరపున జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ లావణ్య వేణికి జిల్లా కలెక్టరేట్ లో గోదావరి సమావేశ మందిరంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నిమ్మగడ్డ నర్సింహా,జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ వినతిపత్రం అందజేశారు. జిల్లా ఇన్ ఛార్జ్ కలెక్టర్ కు రైతాంగ సమస్యలను రైతు సంఘం నాయకులు వివరించారు. జిల్లాలో రబీ ధాన్యం అమ్మిన రైతులకు ఇవ్వాల్సిన రూ.240 కోట్లు ధాన్యం బకాయి సొమ్ముల నిధులు విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే అందించేలా చర్యలు చేపట్టాలన్నారు. వ్యవసాయ పంపుసెట్లకు మీటర్లు బిగించేందుకు గత ప్రభుత్వం జారీ చేసిన జీవో 22ను రద్దు చేయాలని కోరారు. పాడి రైతులకు లీటరుకు రూ.5 బోనస్ ఇవ్వాలన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దును అసెంబ్లీలో చట్టం చేయాలని కోరారు. సమగ్ర భూ సర్వే లో జరిగిన లోపాలను సరిచేసి ఖచ్చితమైన పట్టాదార్ పాస్ పుస్తకాలు ఇవ్వాలన్నారు. సమగ్ర పంటల బీమా పథకాన్ని తీసుకురావాలని, పంటల బీమా ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే భరించాలన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తి చేసి జిల్లాలోని రెండు లక్షల ఎకరాలకు సాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని, ఈ పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసిత రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా కౌలు రైతులందరికీ గుర్తింపు కార్డులు ఇచ్చి వడ్డీ లేని పంట ఋణాలు, నష్టపరిహారాలు ఇవ్వాలని కోరారు. గ్రీన్ ఫీల్డ్ హైవే భూ నిర్వాసిత రైతుల సమస్యలు పరిష్కరించాలని, హైవే నిర్మాణంలో సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు.కనీస ధర రాక నష్టపోతున్న కొబ్బరి రైతులను ఆదుకునేందుకు కొబ్బరి కొనుగోలు కేంద్రాలు తెరవాలని కోరారు.సీడ్ మొక్కజొన్న విత్తన కంపెనీలపై ప్రభుత్వఅజమాయిషీ ఉండాలన్నారు. సీడ్ మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులకు విత్తన కంపెనీల నుండి అగ్రిమెంట్స్ ఇప్పించాలన్నారు. ఉద్యాన పంటల రైతులకు ఇవ్వాల్సిన సబ్సిడీ బకాయిలు అందించాలని కోరారు. నూజివీడులో ఉద్యాన శాఖ కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు. ఆక్వా రైతులకు విద్యుత్ యూనిట్ రూ 1.50 పైసలకే ఇవ్వాలని, ఆక్వా రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.ఆయిల్ పామ్ టన్ను గెలలకు రూ.18 వేలు ధర ప్రకటించాలన్నారు. తాడిపూడి ఎత్తిపోతల పథకం ద్వారా ద్వారకాతిరుమల, దెందులూరుమండలాలకు సాగునీరు అందించాలని, జిల్లాలో సాగునీటి ఆయకట్టు ఉన్న చెరువుల ఆక్రమణలు తొలగించేలా చర్యలు చేపట్టాలని కోరారు.


## ఏలూరు పార్లమెంట్ ప్రజలకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు



జనసముద్రం న్యూస్
ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 24
పార్లమెంట్ లో ఏలూరు ఎంపీ ప్రమాణస్వీకారం చేసారు.. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ
నా మీద నమ్మకంతో ఏలూరు ఎంపీగా పోటీ చేయడానికి నాకు అవకాశం కల్పించి, ఏలూరు ప్రజలకు సేవ చేసుకునే అవకాశం కల్పించిన టీడీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఐటీ, విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ డిప్యూటి సీఎం శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ మరియు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పురందరేశ్వరి ధన్యవాదాలు తెలియజేసారు. ఎంపీ గెలిపించిన ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, జిల్లా మంత్రివర్యులు పార్థసారథి స్థానిక ఎమ్మెల్యేలకు, ఏలూరు జిల్లా టీడీపీ పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు , పార్టీ పెద్దలకు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు అందరికి కూడా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసారు.
ఏలూరు పార్లమెంట్ చరిత్రలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికి ఎల్లవేళలా కృతజ్ఞతతో ఉంటూ ఏలూరు సమస్యలు అన్ని కూడా పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ ఏలూరు పార్లమెంట్ ప్రజలందరితో మమేకమవుతూ, ఎళ్లవేళల అందరికి అందుబాటులో ఉంటాను అని తెలియజేయడం జరిగింది.

# నాయకుడు మంచితనాన్ని... ఆసరాగా తీసుకోవడం, పద్ధతి సరైంది కాదు

**- వీళ్లు ఆలోచన...ద్వారని మార్చుకోకపోతే. "ఎన్డీఏ కూటమిలో" పలు మార్పులు ఎదురవుతాయి...**
**- పార్టీ క్యాడర్ దెబ్బతినే విధంగా... నాయకుడికి తెలియకుండా చెయ్యాలి అనుకోవడం, వీళ్ళ మూర?త్వం...**








అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 24 జనసముద్రం న్యూస్
రైల్వే కోడూర్ నియోజకవర్గ న్యూస్:
ఈ సమాజంలో కడుపాత్రం కోసం చెట్టుపేరుచెప్పి కాయలు అమ్ముకునేవారిని చూశాం.. బతకడానికి రైతు ఉత్పత్తులను అమ్మించి కమిషన్ తీసుకునే వారినిచూశాం..చివరకుబిడ్డలనుపోషించుకునేందుకు వళ్ళమ్ముకునే అబ్బాగ్యులనూ చూశాం.. .వీళ్ళందరూతప్పనిసరి పరిస్థితుల్లో అయామార్గాల్లో తమ బతుకులీడుస్తున్నారు.. . కానీ రైల్వే కోడూరు నియోజకవర్గం లో మాత్రం కొందరివ్యవహారం ప్రజలుఅసహ్ఇంచుకునేలా,తయారయ్యిందంటున్నారు.. కూటమి ప్రభుత్వం ఏర్పడి పట్టుమని పదిరోజులుకూడా కాకుండానే కూటమిలోని ఓ పార్టీకి చెందిన నాయకులు కొందరు ప్రభుత్వం ద్వారా భర్తీ కావలసిన వివిధ శాఖల తాత్కాలిక, శాశ్వత ఉద్యోగాలు మరియు ఏజెన్సీలకు సంబంధించిన బెనిఫిట్స్ ను బహిరంగంగా అమ్మకానికిపెడుతున్నట్టు. నియోజకవర్గ వ్యాప్తంగా గుసగుసలు విన్పిస్తున్నాయి.
వివరాల్లోకి వెళితే, కొందరు నాయకులు ఒక ప్రధానపార్టీ ఇంచార్జి సంపూర్ణ అండదండలు తమకుఉన్నాయని, ఆయామండలాల్లో తమనే ఇంచార్జిలుగా నియమించారని హల్చల్ చేస్తూ ఉన్నారు. ఓబులవారిపల్లి మండలం, మంగంపేట గనుల్లో ముప్పై ఉద్యోగాలను ఇంకా అంగన్వాడీ, కరంట్ డిపార్ట్మెంట్, రేషన్ డిలర్స్, వాలంటీర్ మొదలగు ఉద్యోగాలను నేను చెప్పిన వారికే ఇస్తారనిఒకనాయకుడుప్రచారంచేసుకొంటున్నాడంటున్నారు.
దీనికి ఒక మధ్యవర్తిని కూడా నియమించుకున్నాడంటున్నారు.అదేవిధంగా కోడూరు మండలంలో కూడా అదే పార్టీ కి చెందిన మరో ఇద్దరు కూటమి నాయకులు అన్నీ ప్రభుత్వ కార్యాలయాలకు తిరుగుతూ, అధికారులను కలుస్తూ, మేము చెప్పిన వారికే పనిచేయాలి, మాకుతెలియకుండా మీరు ఎవరికైనా పనిచేసినట్టు మా దృష్టికొస్తే తీవ్ర పరిణామాలుంటాయనిహెచ్చరించినట్టు అక్కడక్కడ గుసగుసలు వినబడుతున్నాయి. ఎమ్మెల్యే అభ్యర్థి గెలవడానికి మేమే కష్టపడి గెలిపించింది...! , మేము గెలిపించాము..!, ఆధిపత్యం మాదే అంటున్నట్టు తెలుస్తుంది. పై పెచ్చు ఒక ప్రధాన పార్టీ నాయకుని పేరు వాడుతున్నట్టు తెలుస్తుంది. ఈ విషయం తెలిసి ఆ మహా నాయకుడు , వారి కుటుంబం, బాధపడ్డట్టు తెలుస్తోంది. వీరిని కూటమి పెద్దలు అదుపులో పెట్టకపోతే ప్రజల్లోకి ప్రభుత్వ వ్యతిరేక సంకేతాలు వెళ్లి తీవ్ర నష్టం కలుగుతుందని..! తద్వారా నియోజకవర్గం లో అలజడి రేగుతుందని కూటమి పార్టీల కార్యకర్తలు బాధపడుతున్నారు...

# ముఖ్యమంత్రిని కలిసిన పల్నాడు ప్రాంత ఎమ్మెల్యేలు



జనసముద్రంన్యూస్, జూన్ 24,
పల్నాడు జిల్లా, మాచర్ల, నర్సరావుపేట.
నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, జీ వి.ఆంజనేయులు, చదలవాడ అరవింద్ బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, యరపతినేని శ్రీనివాసరావు , భాష్యం ప్రవీణ్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును సోమవారం వెలగపూడిలోని సచివాలయంలో కలిశారు. భారీ మెజారిటీలతో విజయం సాధించిన ఎమ్మెల్యేలను ముఖ్యమంత్రి అభినందించారు.
ఈ సందర్భంగా వారు పలనాడు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ప్రణాళిక బద్ధంగా పలనాడు ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలని వారికి దిశా నిర్దేశం చేశారు.


# పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది


**- పరిశ్రమల స్థాపనకు యువ పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలి**
**- మల్లవల్లిలో కొత్త పరిశ్రమల స్థాపనపై దృష్టి పెట్టి, నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన ఎజెండా**



జనసముద్రం న్యూస్
గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.24
పారిశ్రామిక అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. బాపులపాడు మండలం, మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ కు సంబంధించిన దాదాపు 24 మంది వివిధ రంగాల పారిశ్రామికవేత్తలు ఈ రోజు ఉదయం గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా సమావేశమయ్యారు.
ఈసందర్భంగా వారు గత 5 సంవత్సరాలుగా ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగ తక్షణమే స్పందించి ఎపిఐఐసి మల్లవల్లి పారిశ్రామిక కారిడార్ జోనల్ మేనేజర్ తో ఫోన్లో మాట్లాడిఆయాసమస్యలను పరిష్కరించవలసిందిగా కోరారు. అలాగే పోలీసు ఉన్నతాదికారులతో మాట్లాడి మల్లవల్లి ఇండస్ట్రియల్ ఏరియాలో పటిష్టమైనపోలీసుభద్రతనుఏర్పాటుచేయవలసిందిగా కోరారు.మిగిలిన సమస్యలను తప్పకుండా త్వరలోనే పరిష్కరిస్తామని పారిశ్రామికవేత్తలకు భరోసా కల్పించారు.
ఈసందర్భంగాయార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాది అవకాశాల కల్పనలో భాగంగా పరిశ్రమలు స్థాపించేవారికి ప్రాధాన్యతనిచ్చిపారిశ్రామికవేత్తలకు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తామన్నారు.
ప్రశాంత వాతావరణంలో, నాణ్యతను పాటిస్తూ, సులభంగా వ్యాపారాలు చేసుకొనే పరిస్థితులు నెలకొల్పుతామని హామీ ఇచ్చారు.








# మంత్రి నారా.లోకేష్ తోనే విద్యాభివృద్ధి




జన సముద్రం న్యూస్,జూన్24 పుల్లల చెరువు. రాష్ట్రఐటి,విద్యాశాఖామంత్రి నారా.లోకేష్ తోనే విద్యాభివృద్ధి జరుగుతుందని టిడిపి నాయకులు అన్నారు.మండలకేంద్రమైన పుల్లల చెరువు లోని కెజిబివి పాఠశాలలో స్టూడెంట్స్ కిట్ పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ,పాఠశాలలోని విద్యార్థినులు కష్టపడి చదువుకొని ఉన్నతశిఖరాలను అధిరోహించాలని,పాఠశాలకు మంచి పేరు తేవాలని వారన్నారు.. మండలం జిల్లాలో వెనుకబడ్డ ప్రాంతమని,ఈ పాఠశాలలోబచదివే ఆడపిల్లలకు ఉపాధ్యాయినిలు ప్రత్యేక శ్రద్ధ చూపించాలన్నారు.
ఈ పాఠశాలలో ఇంటర్మీడియేట్ చదివిన విద్యార్థినికి జిల్లాలో ప్రథమ స్థానం రావడం సంతోషించతగ్గా విషయమని,,పాఠశాల సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.
విద్యాశాఖామంత్రి నారాలోకేశ్ తోమాట్లాడి పాఠశాలలోసీట్లు పెంచేందుకు కృషి చేస్తామన్నారు.
ఈసందర్భంగాపాఠశాలప్రిన్సిపాల్పి.లిల్లీప్రకాశవాని మాట్లాడుతూ,2007 వ సంవత్సరంలో పాఠశాల ప్రారంభ మైందన్నారు.పాఠశాలలో సీట్లు ఇచ్చే విషయంలో తన ప్రమేయం ఏమీ లేదని,మార్చి నెలలోనే ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు తీసుకొని ప్రభుత్వమే సీట్లను భర్తీ చేస్తుందన్నారు.6వ తరగతి లో 200 మంది దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం 40 సీట్లను భర్తీ చేసిందన్నారు.మంత్రి లోకేష్ తో మాట్లాడి సీట్లను పెంచేందుకు సహకరించాలని కోరారు.పాఠశాల అభివృద్ధిలో తాము భాగస్వాములమవుతామని ఆమె తెలిపారు.
అనంతరం టిడిపి నాయకులు విద్యార్థినులకు బ్యాగులు పంపిణీచేశారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పయ్యావుల.ప్రసాద్,టిడిపి నాయకులుకాకర్ల.కోటయ్య,బోగోలు.వెంకట. సుబ్బారెడ్డి,శనగా.నారాయణరెడ్డి,ఎంపిటిసి మెడికొండ.రాధాకృష్ణ,ఉప్పల.హనుమంతరావు,మెడికొండ.లక్ష్మీనారాయణ,కొలుకులూరి.కుమార్,పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# శరీర నొప్పులు, వెన్నుముక సమస్యలు ఉన్నవారికి గొప్ప అవకాశం

రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 24
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ రహదారి ముక్కావారి పల్లె పెద్దఓరంపాడు క్రాస్ అప్పారావు సర్కిల్, కాశీ నగరం జీవనజ్యోతి ఆనంద నిలయం నందు, వెన్నుముక సమస్యలు ఉన్నవారికి, శరీర నొప్పులు ఉన్నవారికి, ప్రముఖ వేస్టేజ్ ప్రైమ్ కంపెనీ వారు ప్రత్యేకమైన కౌన్సెలింగ్ డెమో ద్వారా అవసరమయ్యే వారికి వారు వాడే విధానం తెలుపుతూ వారు సంబంధిత ప్రోడక్ట్ మందులను తక్కువ ధరతో అందిస్తారని ఇప్పటివరకు అందించిన వారికి వాడిన విధానం నయమైన పరిస్థితిని స్వయంగా చూపిస్తూ 25/06/2024 ఉదయం 11 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు అందిస్తారని జీవనజ్యోతి ఆనంద నిలయం చుట్టుపక్కల ప్రాంతాల వారు గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శరీర నొప్పుల నుండి, వెన్నుముక సమస్యల నుండి ఉపశమనం ద్వారా శాశ్వత పరిష్కారం అందుతుందని మందులకు వచ్చు వారికి మధ్యాహ్నం ఉచిత భోజన సౌకర్యం కలదని , ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు ఓబులవారిపల్లి మండలం నివాసులు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు ఎర్రబోలు విజయ్ కుమార్ రెడ్డి భోజన సౌకర్యం కల్పించారు, ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ అధినేత ముక్కా. రూపానంద రెడ్డి, మరియు వారి ధర్మపత్ని సతీమణి శ్రీమతి శ్రీ వరలక్ష్మి రెడ్డి, 1000 లీటర్ల మంచినీళ్ల ట్యాంకులను ప్రారంభిస్తారు, ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ అధినేత ముక్కా రూపానంద రెడ్డి గారి తనయులు ముక్కా .సాయి విశాల్ రెడ్డి. జీవనజ్యోతి ఆనంద నిలయం ద్వారా విద్యను అభ్యసిస్తున్న పేద విద్యార్థులను విచారించి పేద విద్యార్థులకు ముక్కా రూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ద్వారా ప్రతి నెల నిత్యావసర సరుకులను అందించు అద్భుత అవకాశం కల్పిస్తున్నారు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి సాయి వికాస్ రెడ్డి జీవనజ్యోతి ఆనంద నిలయం నందు వృద్ధులను దివ్యాంగులను విచారించి వారి సౌకర్యార్థం వసతులను పరిశీలించనున్నారు, ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి మొక్క సాయి వికాస్ రెడ్డి గారి శ్రీమతి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మహిళా యువ నాయకురాలు ముక్కా శిరీష రెడ్డి, చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు మరియు బాఠశాలలకు, మరియు వెన్నుముక సమస్యలు వారికి, శరీర నొప్పులు ఉన్నవారికి, శరీర నొప్పుల నుండి ఉపశమనం కోరి వచ్చిన వారికి శ్రీమతి శ్రీ ముక్కా శిరీష రెడ్డి వారు వారి చేతుల మీదుగా అందరికీ భోజనం వడ్డించనున్నారు
అంతకుముందు ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ట్రస్ట్ వారి కుటుంబ సభ్యులందరికీ ప్రత్యేక సన్మానం , జీవనజ్యోతి ఆనంద నిలయం బృందం ఏర్పాటు చేసి ఉన్నారు రైల్వే కోడూరు నియోజకవర్గం ఎన్డీఏ కూటమి అభిమానులుకు మరియు నాయకులకు జీవనజ్యోతి ఆనంద నిలయం ప్రత్యేక స్వాగతం సుస్వాగతం ద్వారా ఆహ్వానిస్తున్నారు.

# ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపం ఈ అఖండ విజయం

**- ప్రజా సంక్షేమం, గన్నవరం నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం**
**- టిడిపి, జనసేన, బిజెపి కూటమిని ఆశీర్వదించిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు**
**- విజయోత్సవ ర్యాలీలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ యార్లగడ్డ వెంకట్రావు**





జనసముద్రం న్యూస్
గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.24.
2024 సార్వత్రిక ఎన్నికల్లో గన్నవరం నియోజకవర్గంలో జనసేన, బిజెపి బలపరచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి యార్లగడ్డ వెంకట్రవు ఘన విజయం సాదించడంతో విజయవాడ రూరల్ మండలం, నిడమానూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు ఈరోజు సాయంత్రం భారీగా విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీలో గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు పాల్గొన్నారు. ముందుగా నిడమానూరు గ్రామంలోని రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం నిడమానూరు గ్రామంలోని పార్టీ శ్రేణుల ఉత్సాహంతో కుండపోత వర్షాన్ని కూడా లెక్కచేయకుండా తడుస్తూనే ర్యాలీని కొనసాగించారు.ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపమైన ఈ గెలుపు తన బాధ్యతని మరింత పెంచిందని అన్నారు. అందరం కలిసి సమిష్టిగా గన్నవరం నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ప్రజా సంక్షేమం, గన్నవరం నియోజకవర్గ అభివృద్దే నా లక్ష్యం అని తెలిపారు. టిడిపి, బిజెపి, జనసేన కూటమికి అద్భుత విజయాన్ని అందించిన అశేష ప్రజానీకానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అద్భుత విజయం ప్రజా ఆకాంక్షలకు ప్రతిరూపమని, సమిష్టిగా పనిచేస్తూ ప్రజా సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదరించిన ప్రజలు, అహర్నిశలు పనిచేసిన టిడిపి, జనసేన, బీజేపి నేతలు, కార్యకర్తలు, మీడియా మిత్రులు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. గన్నవరం నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో తొలిసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టిన తాను శాసనసభ్యుడిగా ప్రమాణం చేయడం తన జీవితంలో మరపురాని ఘట్టమని, అయిదేళ్ల క్రితం ఓడినచోటే రికార్డుస్థాయి మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిన గన్నవరం నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. ప్రజలు నాపై ఎంతో నమ్మకంతో ఇచ్చిన ఈ అవకాశాన్ని వారి సంక్షేమం, అభివృద్ధి కోసమే వినియోగిస్తానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో బచ్చుల సుబ్రహ్మణ్యం (బోసు), గొడ్డళ్ళ చిన్నరామారావు, కోనేరు పెద్దబాబు, కోనేరు సందీప్, గూడవల్లి నరసయ్య, గుజ్జర్లపూడి బాబూరావు, బండి వెంకట్రావు (నాని), బొప్పన హరికృష్ణ, నెక్కంటి శ్రీదేవి, పొదిలి లలిత, సర్నాల బాలాజీ, చాగంటి వెంకటకృష్ణ, పి. రమణ, నబిగాని కొండ, జొన్నలగడ్డ శ్రీను, పరచూరి నరేష్, అడుసుమిల్లి నవీన్, పొదిలి దుర్గారావు, విజ్జి రామారావు, సాంబు, కొల్లా ఆనంద్, పలగాని కళ్యాణ్, తాటిపాముల నాగయ్య, బోగం బాలకోటయ్య, వరికూటి కోటేశ్వరరావు, పోకా కిరణ్, తంగిరాల శ్రీనివాసరావు, చెరుకూరి హరికృష్ణ, కొంగర రవి, వందనం, నాని, పట్టపు చంటి, పొదిలి శ్రీనుబాబు, గంపా శ్రీనివాస యాదవ్, సాంబిరెడ్డి, చల్లగాలి సునీల్, రాయవరపు ప్రభుదాస్, మీసాల రాము, గూడవల్లి రవీంద్రబాబు, వేమూరి సాయికిరణ్ మరియు టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గతంలో పనిచేసిన వారినే విధుల్లోకి తీసుకోవాలి



జనసముద్రం న్యూస్.పాచిపెంట మండలం.
మన్యం జిల్లా. తేదీ :24 జూన్ 2024.
గతంలో గిరిజన విద్యార్థులకు వైద్య ఆరోగ్య సేవలు అందించిన ఆదివాసీ ఆరోగ్య సిబ్బంది నే తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఆదివాసీ ఆరోగ్య హెల్త్ వాలంటీర్ లు కోరారు. ఈమేరకు మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన గ్రీవెన్స్ లో జాయింట్ కలెక్టర్, ఐటీడీఏ పీఓ లకు వినతిపత్రాన్ని అందజేశారు.
ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పనిచేసిన తాము ఇరవై నాలుగు గంటలకు గిరిజన విద్యార్థులను కంటికి రెప్పలా చూసుకున్నామని తెలిపారు. చాలీచాలని జీతాలతో ,సమయానికి జీతాలు రాకపోయినా గిరిజన విద్యార్థులకు ఇరవై నాలుగు గంటలు వైద్య సేవలు అందించామని తెలిపారు. తెలిపారు. ఇప్పటికీ జీతాలు బకాయిలు ఉన్నాయని తెలిపారు.
గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గా భాధ్యతను స్వీకరించిన గుమ్మడి సంధ్యారాణి ఏఎన్ఎమ్ ల నియామకపు దస్త్రాలపై మొదటి సంతకం చేయడం అభినందనీయమని, హర్షనీయమని వారన్నారు.
ఈకార్యక్రమంలో గిరిజన సంక్షేమ సంఘం నాయకులు పాలక రంజిత్ కుమార్, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పల్ల సురేష్ ,హెల్త్ వాలంటీర్లు పాల్గొన్నారు.